ప్రజాశక్తి

మంగళవారం 13 ఆగస్టు 2024 · 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర

రాష్ట్రాభ్యున్నతికే సహజ వనరుల వినియోగం

మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : రాష్ట్రంలో అంతులేని సహజ వనరులున్నాయని, వాటిని రాష్ట్ర అభ్యున్నతికి వినియోగిస్తామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఢిల్లీలో కేంద్ర గనులు, బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి, ఆ శాఖ సహాయమంత్రి డా.జితేంద్ర సింగ్, కేంద్ర మైనింగ్ శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దుబే ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ మినలరల్ ఎక్స్ ప్లోరేషన్ ట్రస్ట్ 6వ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అపారమైన సహజ వనరులు, విభిన్నమైన ఖనిజ వనరులు ఉన్నాయని, వాటిని సరైన మార్గంలో వినియోగించుకుంటే రాష్ట్రం అభివద్ధిలో దేశానికి మార్గదర్శిలా నిలుస్తుందని రవీంద్ర అన్నారు. సోడియం, టైటానియం, నికెల్, ఫోస్పోరైట్, ఫాస్పేట్, గ్రాఫైట్, లిథియం, ప్లాటినం లాంటి విలువైన వనరులు రాష్ట్రంలో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న వనరులను సాంకేతికంగా వినియోగించుకోవడమే లక్ష్యంగా 1996లో నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ ట్రస్ట్ ఏర్పాటు చేసిందన్నారు. మినరల్స్ తవ్వకాలకు 2 శాతం సీనరేజ్ ఫీజుగా నిర్ణయించారన్నారు. ఆసొమ్మునే రాష్ట్ర ఖనిజ అన్వేషణకు వినియోగిస్తున్నారని తెలిపారు. ఈవ్యవస్థ సేవలను సమగ్రంగా వినియోగించుకోవడం, మెరుగు పరచడమే లక్ష్యంగా ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. అదే సమయంలో రాష్ట్రంలోని మైనింగ్ ఆధునిక క్రిటికల్ మినరల్స్ అన్వేషణ కోసం గ్లోబల్ టెండర్లు పిలవడానికి కేంద్ర ప్రభుత్ర గనుల శాఖ కార్యదర్శి కాంతారావు (మిగతా 2లో)

భూముల చిక్కులు తొలగేనా?

●ఎస్సైన్డ్ ఫ్రీ హోల్డ్ భూములపైనే రెవెన్యూ దృష్టి ●మొత్తం ఎస్సైన్డ్ భూముల విస్తీర్ణం 33,731 ఎకరాలు ●ఫ్రీ హోల్డ్‌కు గుర్తించినవి 3,393 ఎకరాలు ●ఫ్రీ హోల్డ్ చేసినవి 686 ●సదస్సులకు సన్నద్ధం

పజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ఎస్సైన్డ్ భూముల ఫ్రీ హోల్డ్‌లో అక్రమాలు గుర్తించేందుకు, భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సుల నిర్వహించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకుగాను రెవెన్యూ యంత్రాంగం సదస్సులకు సన్నద్ధం అవుతోంది. ప్రధానంగా ఫ్రీ హోల్డ్ భూములపైన దృష్టి కేంద్రీకరిస్తోంది. ఈ సదస్సుల్లో భూముల చిక్కులు ఏ మేరకు విప్పుతారనేది చర్చనీయాంశంగా మారింది.

కృష్ణాజిల్లాలో ఎస్సైన్డ్ భూములు భారీ విస్తీర్ణంలో ఉన్నాయి. 22ఏ లో ఐదు సబ్ సెక్షన్లలో భూమలు నిషేధిత జాబితాలో ఉన్నాయి. 22 ఏ సబ్ సెక్షన్ ఏలో 20 సంవత్సరాలకు పూర్వం ఎస్సైన్డ్ అయిన భూములను ఫ్రీ హోల్డ్ (రిజిస్ట్రేషన్‌కు అవకాశం) కల్పించాలని వైసిపి ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగా 20 సంవత్సరాలకు పూర్వం పంపిణీ అయిన భూముల వివరాలు సేకరించారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం ఫ్రీ హోల్డ్ చేయలేదు. అప్పటి ప్రజాప్రతినిధుల సిఫార్సు చేసిన కొందరి భూములకు సంబంధించి 686 ఎకరాలను అప్పటి ప్రభుత్వం ఫ్రీ హోల్డ్ చేసింది. ఫ్రీ హోల్డ్ వ్యవహారంలో అక్రమాలు జరిగాయనే ఊహాగానాలు వినవస్తున్నాయి. ఈ క్రమంలోనే ఈ భూముల రిజిస్ట్రేషన్లను టిడిపి ప్రభుత్వం నిలిపివేసింది.

భూముల చిక్కులు తొలగేనా?

క్రయ విక్రయాలైన ప్రయివేటు భూములు రిజిస్ట్రేషన్ తర్వాత రికార్డుల్లో మ్యూటేషన్లు, పట్టాదారు పాసుపుస్తకాలు సకాలంలో జరగడం లేదు. దీనికి తోడు కృష్ణాజిల్లాలో 33 వేల ఎకరాలకుపైగా భూములు ఎస్సైన్డ్ జాబితాలో ఉన్నాయి. కోడూరు, నాగాయలంక మండలాల్లో స్వాతంత్రానికి పూర్వం

అప్పటి ప్రభుత్వాలు వేలం వేసిన భూములను, స్వాతంత్ర సమరయోధులకు, మాజీ సైనికులకు పంపిణీ చేశారు. పంపిణీ తర్వాత అనేక పర్యాయాలు రిజిస్ట్రేషన్లు అయిన భూములను దేవాలయ భూములకు సరిహద్దుల్లో ఉన్న వేలాది ఎకరాల ప్రయివేటు భూములను 2016లో తర్వాత నిషేధిత జాబితాలో చేర్చారు. ఈ సమస్య పరిష్కారానికి రైతులు కాళ్లరిగేలా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. గత ప్రభుత్వం వీరి సమస్యను నిర్లక్ష్యం చేసింది. ఈ నెలలో జరిగే రెవెన్యూ సదస్సుల్లో ఈ భూముల సమస్యకు ప్రభుత్వం ఎటువంటి పరిష్కారం చూపుతుందనేది ఆసక్తికరంగా మారింది.

రెవెన్యూ డివిజన్	ఎస్సైన్డ్ భూముల విస్తీర్ణం (ఎకరాల్లో)	ఫ్రీ హోల్డ్‌గా గుర్తించిన (ఎకరాల్లో)	ఫ్రీ హోల్డ్ చేసినవి (ఎకరాల్లో)
మచిలీపట్నం	32,278.58	2,997.84	426.65
గుడివాడ	1344.84	3,61.11	242.29
ఉయ్యూరు	107.06	34.45	17.06
మొత్తం విస్తీర్ణం	33,730	3,393.39	686

ఎగ్జిబిషన్లో చేనేత వస్త్రాలను పరిశీలిస్తున్న మంత్రి సవిత

చేనేత వస్త్రాల అమ్మకమే లక్ష్యంగా ఎగ్జిబిషన్లు

మంత్రి సవిత

ప్రజాశక్తి - విజయవాడ : చేనేత వస్త్రాల అమ్మకమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా చేనేత ఎగ్జిబిషన్‌లు ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రివర్యులు ఎస్.సవిత తెలిపారు. నగరంలోని మారిస్ స్టెల్లా కాలేజీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను సోమవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఎగ్జిబిషన్‌లో ప్రతి స్టాల్ వద్దకు వెళ్లి నేతన్నలను పలుకరించారు. ఏయే రాష్ట్రాల నుంచి వచ్చి స్టాళ్లు ఏర్పాటు చేశారు.. రోజూ ఎంత మేర అమ్మకాలు అని మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. ఈ నెల ఏడో తేదీన గాంధీ బునకర్ మేళా పేరుతో చేనేత వస్త్ర ప్రదర్శనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారన్నారు. ఈ వస్త్ర ప్రదర్శన ఈ నెల 20 తేదీ వరకు నిర్వహించాలని తొలుత నిర్ణయించామని తెలిపారు. ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి ఎగ్జిబిషన్ ను మరో వారం రోజుల పాటు పొడిగించనున్నట్లు మంత్రి తెలిపారు. చేనేత వస్త్రాల అమ్మకాల్లో దళారుల ప్రమేయం లేకుండా, నేతన్నల కు మేలు కలగజేయాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. చేనేత వస్త్రాల అమ్మకాలు మరింత పెరిగేలా రాష్ట్ర వ్యాప్తంగా చేనేత వస్త్ర (మిగతా 2లో)

కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌సి గేయానంద్

మూఢనమ్మకాల నిర్మూలన చట్టం చేయాలి

ప్రజాసంఘాల సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి - విజయవాడ : మహారాష్ట్రలో మాదిరిగా తెలుగు రాష్ట్రాల్లో కూడా మూఢ నమ్మకాల నిర్మూలన చట్టం తీసుకురావల్సిన ఆవశ్యకత ఉందని నాస్తిక, హేతువాద, సైన్స్ ప్రచార సంఘాల ప్రతినిధులు అన్నారు. ఈమేరకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీలకు వినతి పత్రాలు ఇవ్వడం ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నిర్ణయించారు. ప్రజా సంఘాల సమావేశం స్థానిక బాలోత్సవ భవనంలోని జనవిజ్ఞాన వేదిక హాల్‌లో జే .మురళీధర్ అధ్యక్షతన జరిగింది. జెవివి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, ప్రఖ్యాత వైద్యులు జి.సమరం మాట్లాడుతూ ప్రపంచం శాస్త్ర, సాంకేతిక రంగాలలో వేగంగా అభివద్ధి చెందుతున్న ఈ కాలంలో సైతం మూఢనమ్మకాలు సమాజాన్ని పట్టి పీడుస్తుండటం దారుణమని (మిగతా 2లో)

జూనియర్ డాక్టర్ల నిరసన

కొవ్వొత్తులు, ప్లకార్డులతో ర్యాలీ

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ : కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్య ఘటనపై సోమవారం దేశవ్యాప్తంగా జూనియర్ వైద్యులు నిరసన వ్యక్తం చేశారు. దీనిలో భాగంగానే విజయవాడలో జూనియర్ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో రాత్రి సమయంలో కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. కొత్త ప్రభుత్వాస్పత్రిలోని జూనియర్ వైద్యుల వసతి గృహాల నుండి ప్రారంభమైన కొవ్వొత్తుల ర్యాలీ కొత్త ప్రభుత్వాస్పత్రి, మెడికల్ కళాశాల ఆవరణ నుండి ఆస్పత్రి ప్రధాన గేటు వరకూ సాగింది. జుడాలు ప్లకార్డులు, కొవ్వొత్తులు చేపట్టి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం వసతి గృహాల వద్ద కొవ్వొత్తులు వెలిగించి ట్రైనీ వైద్యురాలి మృతికి సంతాప వ్యక్తం చేశారు. ఈ కేసులో నిందితుడిని కఠినంగా శిక్షించాలని, కేసు విచారణకు సిబిఐకి అప్పగించాలని జుడాలు డిమాండ్ చేశారు. వైద్యులపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలని నినదించారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరుగకుండా కఠిన చట్టాలను తీసుకురావాలన్నారు. నిర్భయ, దిశా చట్టాలు ఎన్ని వచ్చినా మహిళలకు రక్షణ లేకుండపోతోంని నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జూనియర్ జూనియర్ వైద్యుల సంఘం సభ్యులు డాక్టర్ ధర్మాకర్, డాక్టర్ హరీష్, డాక్టర్ జాహ్నవి, డాక్టర్ సిందుజాతోపాటు పలువురు జూనియర్ వైద్యులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిస్తున్న జూనియర్ డాక్టర్లు

ఉపాధి హామీ, ఇ-పంట నమోదుపై ప్రత్యేక దృష్టి

అధికారులకు కలెక్టర్ డాక్టర్ సృజన ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ : ఉపాధి హామీ పనుల నిర్వహణలో లక్ష్యాల సాధన, రెవెన్యూ సదస్సుల నిర్వహణ, ఇ పంట నమోదుపై ప్రత్యేకంగా దష్టి పెట్టాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన జిల్లా అధికారులకు సూచించారు. ఉపాధి హామీ, రెవెన్యూ సదస్సులు, గ్రీవెన్స్ పరిష్కారం, డ్రాప్ అవుట్ పిల్లల గుర్తింపు, ఇ - పంట, హౌసింగ్, విలేజ్ డవలప్‌మెంట్ ప్లాన్ తదితర అంశాలపై సోమవారం నగరంలోని కలెక్టర్ విడిది కార్యాలయం నుండి జిల్లా అధికారులతో కలిసి డివిజన్ మండల స్థాయి అధికారులతో కలెక్టర్ సృజన వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల నిర్వహణలో నిర్ధేశించిన లక్ష్యాల సాధనపై క్షేత్ర స్థాయి అధికారులు మరింతంగా దష్ట సారించాలన్నారు. ఈనెల 16 నుండి జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా

జాయింట్ కలెక్టర్ నిధి మీనా, అసిస్టెంట్ కలెక్టర్ శుభం కుమార్, డిప్యూటీ కలెక్టర్ ఇ.కిరణ్మయి డిఆర్‌వో వి.శ్రీనివాసరావు, డ్వామా పీడీ జె.సునీత, డిఆర్‌డిఏ పీడీ కె.శ్రీనివాసరావు, డిఇవో యు.వి.సుబ్బారావు, ఐసిడిఎస్ పీడీ జి.ఉమాదేవి, పంచాయతీరాజ్ ఎస్ఇ ఎ.వెంకటేశ్వరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ డివి రమణ, హౌసింగ్ పీడీ రజిని కుమారి, డిఎస్‌వో మోహన్‌బాబు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.నాగమణెమ్మ, డిపిఒ శివ ప్రసాద్ యాదవ్, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ ఉషారాణి, ఎన్‌టిఆర్ వైద్య సేవా ట్రస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ జె. సుమన్ తదితరులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వండి : జెసి

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను పారదర్శకంగా నిర్దిష్టమైన స్పష్టతతో అర్జీదారుడు సంతప్తి చెందేవిధంగా శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నిధి మీనా అధికారులను సూచించారు. కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా జాయింట్ కలెక్టర్ నిధి మీనా, అసిస్టెంట్ కలెక్టర్ శుభం కుమార్, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, జిల్లా పౌరసరఫరాల డిఎం జి.వెంకటేశ్వర్లు, కెఆర్ఆర్ సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇ. కిరణ్మయి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ నిధి మీనా మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీలపై అలసత్వం ప్రదర్శించకుండా ఆర్జీదారుడు సంతప్తి చెందేలా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. అర్జీదారుడు ఎదుర్కొంటున్న సమస్యలను బాధ్యతతో పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. క్షేత్రస్థాయి అధికారుల సమన్వయంతో అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మొత్తం 141 అర్జీలు అందినట్లు జెసి తెలిపారు.

20 మందికి జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ : మద్యం సేవించి వాహనాలు నడిపిన 20 మందికి న్యాయమూర్తి జరిమానా విధించారు. 1వ ట్రాఫిక్ పోలీసులు మొత్తం 20 కేసుల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని సోమవారం సంబంధిత రైల్వే కోర్ట్‌లో ప్రవేశపెట్టారు. న్యాయమూర్తి ఆర్.వి.శర్మ 20 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున జరిమానా విధించారు.

బడేకు ఘన సత్కారం

ప్రజాశక్తి - విజయవాడ : సీనియర్ జర్నలిస్ట్, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) న్యూఢిల్లీ సంఘ కార్యదర్శి, 'పెన్' రాష్ట్ర సంఘ అధ్యక్షులు బడే ప్రభాకర్‌ను ఎన్‌యుజె (ఐ) ఘనంగా సత్కరించింది. శని, ఆదివారాల్లో రెండు రోజులపాటు బీహార్ స్టేట్ సాసారం జిల్లా కేంద్రం గోపాల్ నారాయణ సింగ్ యూనివర్సిటీ ప్రాంగణంలోని ఆడిటోరియంలో నిర్వహించిన నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) న్యూఢిల్లీ సంఘ జాతీయ సమావేశాల్లో ఈ మేరకు సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అశోక్ మాలిక్, సురేష్ శర్మ చేతుల మీదుగా శాలువాతో సత్కరించి సంఘ జ్ఞాపికను బహూకరించారు.

రైల్వే కార్మికుల నిరసన

డిఆర్ఎంకు వినతిపత్రం సమర్పణ

ప్రజాశక్తి - విజయవాడ : సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ విజయవాడ డివిజన్ ఆధ్వర్యాన సోమవారం గూడూరు నుండి అనకాపల్లి వరకు అన్ని రైల్వే కార్యాలయాల ముందు నూతన పెన్షన్ విధానం రద్దు, కరోనా సమయంలో ఫ్రీజ్ చేసిన 18 నెలల డిఎను తిరిగి చెల్లించాలని, ఎనిమిదవ వేతన సంఘం ఏర్పాటులో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు చేశారు. దీనిలో భాగంగా విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ కార్యాలయం ఆవరణలో గేట్ మీటింగ్ జరిగింది. ఈసందర్భంగా డివిజనల్ సెక్రెటరీ లీల మాట్లాడుతూ, కరోనా సమయంలో వ్యవస్థలన్నీ స్తంభించి పోయినప్పుడు కేవలం రైల్వే కార్మికులు మాత్రమే పనిచేసి శ్రామిక స్పెషల్స్, కిసాన్ స్పెషల్స్ నడిపి దేశవ్యాప్తంగా నిత్యావసర వస్తువులను రవాణా చేశారని తెలిపారు. ప్రాణాలకు తెగించి పని చేసిన రైల్వే కార్మికులను కరోనా వారియర్లుగా గుర్తించకపోవడం అన్యాయమని విమర్శించారు. ఆల్ ఇండియా రైల్వే పెన్షనర్స్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఎన్.శ్రీనివాస రావు మాట్లాడుతూ ఫిక్స్డ్ మెడికల్ అలవెన్సును వెయ్యి నుంచి రూ.3 వేలకు పెంచాలని పార్లమెంట్ సభ్యుల కమిటీ ఇచ్చిన

నివేదికను బుట్టదాఖలు చేయడం అన్యాయమన్నారను. అలాగే కేంద్ర ప్రభుత్వం ఎనిమిదవ వేతన సంఘం ఏర్పాటుకు చర్యలు చేపట్టి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ప్రెసిడెంట్ రామ గుప్త , సహాయ డివిజనల్ కార్యదర్శులు శేఖర్ బాబు, పాములు, లోకల్ బ్రాంచ్ సెక్రెటరీస్ వెంకటేశ్వర రావు, అహ్మద్ ఫరీఫ్, శ్రీనివాస రావు , భాను బాబు, సుధీర్, పవన్ కుమార్, షౌకత్ అలీ, క్రాంతి కుమార్ పాల్గొన్నారు. అనంతరం సమస్యల సత్వర పరిష్కారానికి డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఆనంద రావు పాటిల్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈకార్యక్రమానికి డివిజనల్ కోశాధికారిణి ఆర్ఎం.లక్ష్మి వందన సమర్పణ చేశారు.

14న ఉపాధి కల్పనా కార్యాలయంలో జాబ్‌మేళా

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఉమ్మడి కష్ణా జిల్లా 10వ తరగతి లేక ఇంటర్మీడియట్లో ఉత్తీర్ణులై ఇంగ్లీష్ భాష చదవటం వచ్చిన నిరుద్యోగ యువతకు సికింద్రాబాద్‌లోని కెఎల్ గ్రూప్ ఎస్‌కె సేఫ్టి వింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో ఈనెల 14న జిల్లా ఉపాధి కల్పన, జిల్లా నైపుణ్యాభివద్ధి శాఖల సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడలోని ఉపాధి కల్పన శాఖ కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈజాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు పికింగ్, ప్యాకింగ్, స్కానింగ్, లోడింగ్, అన్ లోడింగ్ వంటి ఉద్యోగ అవకాశం కల్పిస్తూ వారానికి 5 రోజులు షిఫ్ట్‌ల వారీగా (పగలు-రాత్రి) నెలకు రూ.19 వేల భత్యంతో (పిఎఫ్, ఇఎస్ఐ)తోపాటు అదనపు పనికి కూడా వేతనము కల్పించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఆసక్తిగల వారు బుధవారం ఉదయం 10 గంటలకు విజయవాడలోని జిల్లా ఉపాధి కల్పన అధికారి కార్యాలయంలో నిర్వహించే జాబ్ మేళాకు దరఖాస్తుతోపాటు అర్హత సంబంధిత పత్రాలు, ఆధార్, రేషన్ కార్డు ఫోటోతో హాజరు కావాలని కోరారు. జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థుల డ్యూటీ సమయల్లో మహిళా ఉద్యోగులకు నైట్ షిఫ్ట్ ఉద్యోగులకు ఎస్కార్ట్‌తో ఇంటి వద్ద దిగబెట్టడం, మెడికల్ ఇన్స్యూరెన్స్ రూ.లక్ష వరకు, యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ రూ.5 లక్షల వరకు, సంవత్సరంలో 36 సెలవులు, ఉచిత ట్రాన్స్‌పోర్ట్, అటెండెన్స్ ఇన్సెంటివ్, 06వ రోజు ఓవర్ టైం పి. ఎక్సురియన్స్ సర్టిఫికేట్, తల్లి పిల్లల ఆరోగ్యం చూడడం, 31వ తేదీన జీతం, మహిళలకు మేన్సురల్ లీవు అర రోజు సౌకర్యాలు కల్పిస్తారని తెలిపారు.

ఎయిడ్స్‌పై అవగాహన అవసరం : కలెక్టర్ డాక్టర్ సృజన

ప్రజాశక్తి - విజయవాడ : ఎయిడ్స్ వ్యాధి నివారణపై పూర్తి అవగాహన అవసరమని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన అన్నారు. నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్, స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సంస్థ వైద్య ఆరోగ్య శాఖల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం విజయవాడ మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన హెచ్ఐవి అండ్ ఎస్‌టిఐ (సెక్స్‌వల్లీ ట్రాన్స్‌మీటెడ్ ఇన్‌ఫెక్షన్స్) అవగాహనలో భాగంగా 'మీకు తెలుసా' ఇంటెన్సిఫైడ్ కాంపెయిన్‌ను కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సోసైటీ జాయింట్ డైరెక్టర్లు డాక్టర్ కామేశ్వర ప్రసాద్, డాక్టర్ మంజుల, డాక్టర్ భాగ్యలక్ష్మి, అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ సరస్వతి దేవి, కో ఆర్డినేటర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ , డియంఅండ్ హెచ్‌వో ఎం.సుహసిని, ఎయిడ్స్ కంట్రోల్ జిల్లా అధికారిణి డాక్టర్ జి.ఉషారాణి, నెహ్రు యువ కేంద్ర జిల్లా కో ఆర్డినేటర్ ఎస్.రామ్, యువజన సర్వీసుల శాఖ జిల్లా మేనేజర్ సుబ్బారావు, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ జిల్లా కో ఆర్డినేటర్ అరవ రమేష్ పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి.

జి.కొండూరు మండలం చిన్న నందిగామ గ్రామ కాపురస్తులు పొన్నగంటి సతీష్ బాబు s/o వెంకటేశ్వరరావు. జి కొండూరు మండలం వెల్లటూరు గ్రామంలో ఆర్. ఎస్. నెం.581-1-ఏ దాఖల, య.1-51 సెంట్లు స్థిరాస్తి సేరి మేరక భూమి కలదు. మైలవరం సబ్ రిజిస్టార్ కార్యాలయంలో దస్తావేజు నెం.512/2020 గా రిజిస్టర్ కాబడింది. సదరు భూమికి సంబంధించిన ఒరిజినల్ లింక్ దస్తావేజులను తీసుకొని ఇటీవల జి కొండూరు మండల కార్యాలయం నుండి వెల్లటూరు వెళుచుండగా మార్గమధ్యంలో ఎక్కడో ఒరిజినల్ లింక్ దస్తావేజులు జారిపోయినవి. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ఇట్లు
పొన్నగంటి సతీష్ బాబు, S/o వెంకటేశ్వరరావు,
చిన్న నందిగామ, 2-22.
జి కొండూరు మండలం, ఎన్టీఆర్ జిల్లా.
సెల్ నెంబర్.8688188844

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రాభ్యున్నతికే సహజ వనరుల వినియోగం

సహకారం అందించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు దాదాపు 972 కిలో మీటర్ల మేర తీర ప్రాంతం ఉన్నందున సముద్ర ప్రాంతంలో వనరుల అన్వేషణకు కేంద్రం సహకారం అందించాలని కోరారు. తద్వారా పాలీమెటాలిక్ నోడ్యూల్స్, పాలీమెటాలిక్ సల్ఫైడ్లు, ఇతర వనరులు కూడా అందుబాటులోకి వస్తాయన్నారు. ఆఫ్‌షోర్ మైనింగ్ యాక్ట్ 2002కి ఇటీవల సవరణలు, ఆఫ్‌షోర్ ఖనిజాలున్న ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వం వేలం వేయడానికి వీలు కల్పించడంపై చర్చించారు. తీరప్రాంత రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడేందుకు రాబోయే ఆఫ్‌షోర్ మైనింగ్ నిబంధనలను పరిశీలించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి విన్నవించారు. ఆఫ్‌షోర్ మైనింగ్ వేలంలో పాల్గొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తిగా ఉందని, అందుకోసం ప్రత్యేకంగా సీ బెడ్ మైనింగ్ కార్పొరేషన్ ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని మంత్రి రవీంద్ర కోరారు. అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి జ్ఞాపిక అందించి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అస్సాం మైన్స్ అండ్ మినరల్ డెవలప్మెంట్ శాఖ మంత్రి జోగన్ మోహన్, ఛత్తీస్‌ఘర్ ఆరోగ్య శాఖ మంత్రి శ్యాం బిహారి జైస్వాల్, గుజరాత్ పరిశ్రమల శాఖ మంత్రి బల్వంత్ సింగ్ రాజ్ పుత్ పాల్గొన్నారు.

మూఢ నమ్మకాల నిర్మూలన చట్టం చేయాలి

అన్నారు. ప్రజల్లో మార్పు రానంత వరకూ ఎన్ని చట్టాలు చేసినా ఉపయోగం ఉండదన్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న 51 ఏ (హెచ్) ప్రకారం ప్రజల్లో శాస్త్రీయ దక్పథం కల్గించే బాధ్యత ప్రభుత్వం పై ఉందని, మూడ విశ్వాసాలు పెంచే వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. చట్ట సాధన కోసం అన్ని సంఘాలు కషి చేయాలని అన్నారు. హేతువాద సంఘం రాష్ట్ర అధ్యక్షులు నార్నె వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ రోజు రోజుకు రాష్ట్రంలో జ్యోతిష్యం, వాస్తు, రంగురాళ్లు, తాయెత్తులు, చేతబడి, బాణామతి,రుద్రాక్షలు ఇలా రకరకాలుగా ఆకట్టుకునే ప్రకటనల ద్వారా విద్యావంతులలో సైతం భ్రమలు కల్పించి కొందరు బాబాలు, స్వామిజీలు మోసం చేస్తున్నారని అన్నారు. ఇటీవల యుపిలో జరిగిన బాబా దుర్ఘటన గుర్తు చేశారు. అరసం అరుణకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాల్లో మత పరమైన క్రతువులు నిషేధించాలని, పాలనలో మత పరమైన జోక్యం ఉండరాదని అన్నారు. జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు నాయకులు కే శ్రీనివాస్, వెలగా శ్రీనివాస్, ప్రజానాట్యమండలి నాయకులు సుబ్బారెడ్డి, జాషువా సంస్కృతిక వేదిక కార్యదర్శి గుండు నారాయణ, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈనెల 20న హేతువాది నరేంద్ర దబోల్కర్ 11వ వర్ధంతి సందర్భంగా అన్ని జిల్లాలలో ప్రాంతీయ సమావేశాలు నిర్వహించాలని సమావేశం పిలుపు నిచ్చింది.

చేనేత వస్త్రాల అమ్మకమే లక్ష్యంగా ఎగ్జిబిషన్లు

ప్రదర్శనలు నిర్వహించినున్నట్లు తెలిపారు. నేతన్నలకు శిక్షణ ఇచ్చి ఈ కామర్స్ లో చేనేత వస్త్రాలు విక్రయించే లా చర్యలు తీసుకుంటు న్నామన్నారు. నేతన్నలకు 365 రోజులు పని కల్పించడమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వస్త్ర ప్రదర్శనను పరిశీలించడానికి మంత్రి సవిత మూడు చీరలు కొనుగోలు చేశారు. ఆప్కో స్టాల్ దగ్గర 2 చీరలు, చీరాల స్టాల్ దగ్గర డ్రెస్ మెటీరియల్ మంత్రి కొనుగోలు చేశారు. చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి కూడా చీరలు కొనుగోలు చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి పలువురు కళాకారులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, ఆప్కో ఎండీ పవన్ మూర్తి, జేడీ కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

మరో వారం పాటు ఎగ్జిబిషన్ పొడిగింపు

ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తే ఆనందంగా ఉందని మంత్రి సవిత ఆనందం వ్యక్తం చేశారు. రోజుకు రూ.20 లక్ష లో మేర అమ్మకాలు జరుగుతుండడాన్ని దష్టిలో పెట్టుకొని మరో వారం రోజుల పాటు ఎగ్జిబిషన్ పొడిగిస్తున్నట్లు మంత్రి సవిత ప్రకటించారు.

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం 6వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టుకు

I.A.No:64/2004 in IP No: 72/2015

Between
Official Receiver Krishna, Machilipatnam,
.... Petitioner
and
1.దేవగానుగుల రామ వీర వెంకట వర ప్రసాద్ s/o వెంకట సుబ్బారావు,ది. D.No.14/421-1, బైపాస్ రోడ్డు, ఈడేపల్లి, మచిలీపట్నం.
2. ముప్పిరి శెట్టి మురళీకృష్ణ s/o నాగేశ్వరరావు D.No. 14/421-1, బైపాస్ రోడ్డు,మచిలీపట్నం.
....4,5 ప్రతివాదులు.

పై నంబర్లో ప్రతివాదులైన మీ హాజరు 04-09-2024 నాడు వాయిదా అయివున్నది. కావున ఆ రోజున ఉదయం గం.10.30ని. స్వయముగా గాని లేక న్యాయవాది ద్వారా గాని పైకోర్టు వారు ఎదుట హాజరై మీపై గల ఆక్షేపణలు తెలుసుకొనగలరు. లేనియెడల మీకు పరోక్షముగా తదుపరి గ్రంథము జరిపించబడునని ఇందుమూలముగా తెలియజేయడ మైనది.

వాయిదా 04-09-2024.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
శ్రీపతి బాలసుబ్రమణ్యం,
పిటిషనర్ తరపు న్యాయవాది, మచిలీపట్నం.

నిర్లక్ష్యంగా వాహనాలు నడపొద్దు : ఆర్‌టిఒ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని గుడివాడ ఆర్టీవో సంగీతరావు అన్నారు. స్థానిక శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో రహదారుల భద్రతపై అవగాహనా కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగీతా రావు మాట్లాడుతూ జీవితమనేది భగవం తుడు మనిషికి ఇచ్చిన గొప్ప వరమనీ, నిర్లక్ష్యంగా వాహనాలను నడిపి ప్రాణానికి ముప్పు తెచ్చుకోవద్దని హితవు పలికారు. సురక్షిత ప్రయాణానికి ప్రభుత్వం నిత్యం అనేక సూచనలు చేస్తుందనీ, వాటిని విధిగా ప్రతీ ఒక్కరూ పాటించాలని అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పక లైసెన్స్ ను కలిగి ఉండాలనీ, శిరస్త్రాణాలు ధరించి వాహనాన్ని నడపాలనీ, ట్రిపుల్ రైడింగ్ కూడదనీ, అతి వేగం ప్రమాదమనీ, ఉద్దేశించిన నియమాలను అతిక్రమించిన వారికి అధిక జరిమానా విధిస్తారనీ, కొన్ని విపరీత సందర్భాల్లో జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉంటుందని సూచించారు. కారు నడిపేటపుడు డ్రైవర్లు తప్పక సీటు బెల్టు ధరించాలని కోరారు. ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ మాట్లాడుతూ సాంకేతిక విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ద్విచక్ర వాహనాలను నడిపేటపుడు నియమాలను పాటిస్తూ గమ్య స్థానాలకు సుఖంగా చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ మెండు సాంబశివరావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి. కోదండ రామారావు, బి. ఎస్. హెచ్ విభాగాధిపతి డాక్టర్ ఎస్. సురేష్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, బస్ డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్‌టిఒ సంగీతరావు

బస్సు సర్వీసును పునరుద్ధరించాలని వినతి

ప్రజాశక్తి-ఘంటసాల : విజయవాడ నుంచి ప్రతిరోజూ ఉదయం 6.40 నిముషాలకు బయలుదేరి ఘంటసాలకు వచ్చే బస్సు సర్వీసు నెంబరు 333ను పునరుద్ధరించాలని ఘంటసాల, మొవ్వ గ్రామాలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, పలు ప్రభుత్వ శాఖల్లో పని చేసే ఉద్యోగులు అధికారులను కోరుతున్నారు. గవర్నర్‌పేట - 2 నుంచి నడిచే 333 సర్వీసును మార్చి దాని స్థానంలో పల్లె వెలుగు సర్వీసును నడపటంతో చాలా ఇబ్బందులు పడుతున్నట్లు వారు పేర్కొంటున్నారు. 333 మెట్రో ఎక్స్ ప్రెస్ సర్వీసు ద్వారా ఉదయం, సాయంత్రం డ్యూటీలకు వెళ్లి రావటానికి సౌకర్యవంతంగా ఉండేదని, ఇప్పుడు ఈ సర్వీసును తొలగించటం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. కావున 333 బస్సు సర్వీసును ఉదయం యధాతథంగా పునరుద్ధరించాలని కోరుతూ ఎన్టీఆర్ జిల్లా పబ్లిక్ ట్రాన్స్ పోర్టు ఆఫీసర్ కు లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా మండల స్థాయి నేతలను కలిసి తమ సమస్యను పరిష్కరించే విధంగా సహకరించాలని కోరారు.



ఎస్ఐను సత్కరిస్తున్న దృశ్యం

ఎస్ఐకు సత్కారం

ప్రజాశక్తి-చల్లపల్లి : అందరి పట్ల సమభావంతో విధులు నిర్వర్తించిన ఎస్సై చినబాబు అందరి మన్ననలు పొందారని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు అన్నారు. చల్లపల్లి స్టేషన్ నుండి బదిలీపై వెళ్తున్న ఆయనను సోమవారం స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అందు బాటులో ఉండి సమస్యల పరిష్కారం విషయంలో రాజీపడకుండా వివాద రహిత పోలీస్ అధికారిగా ఎస్సై చినబాబు గుర్తింపు పొందారన్నారు. నేతలు మేడేపల్లి సుబ్బారావు ,ఎం.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత భారత్ అందరి లక్ష్యం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : డ్రగ్స్ రహిత భారత్ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ శ్రమించాలని పిఎమ్‌శ్రీ కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ మహ్మద్ ఆసిఫ్ హుస్సేన్ పేర్కొన్నారు. స్థానిక పిఎమ్ శ్రీ కేంద్రీయ విద్యాలయ లో సోమవారం నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. తొలుత ప్రిన్సిపాల్ విద్యార్థులతో డ్రగ్స్ వినియోగించ కూడదని, మత్తు పదార్థాల నిర్మూలనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వలన యువత భవిత నాశనం అవుతోందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కరాటేలో ఉయ్యూరు విద్యార్థులకు పతకాలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ టీమ్ ఆధ్వర్యంలో విజయవాడలో చెన్నుపాటి రామకోటయ్య మున్సిపల్ కార్పోరేషన్ స్టేడియంలో ఆదివారం జరిగిన నేషనల్ లెవల్ కుంగ్ఫు అండ్ కరాటే ఓపెన్ చాంపియన్ షిప్పు లో ఉయ్యూరు నివాస్ కరాటే అండ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీఇండియా విద్యార్థులు కటా, టీమ్ కటా, కుమితే(ఫైటింగ్) విభాగాల్లో 17 బంగారు, 4 సిల్వర్, 2 బ్రాంజ్ పతకాలు సాధించారు. యు. యోగశ్రీ 2 బంగారు, యు.దన్విత 2 బంగారు, ఎం. హరిణి 3 బంగా రు, కె.అక్షయ 2 బంగారు, జె. సాయిశ్రీవల్లి 2 బంగారు, వై.రమాశ్రీదేవి 2 బంగారు, కా ర్తిక్ బంగారు, ఎం.మోహిత్ బంగారు, బ్రాంజ్ వి. గుణశేఖర్ బంగారు, సిల్వర్, పునీత్ బంగారు, సిల్వర్, యశ్వంత్ 2 సిల్వర్, నేహాల్ బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఈసందర్భంగా సోమవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మెడ ల్స్ సాధించిన విద్యార్థులను నివాస్ కరాటే అండ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇండియా ఫౌండర్ కోచ్ డి. శ్రీనివాస్ అభినందించారు.

మెడల్స్ సాధించిన బాలలు

సర్పంచ్ కృష్ణకుమారికి అభినందనలు

ప్రజాశక్తి-చల్లపల్లి : దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఎర్రకోటలో జరిగే పంద్రాగస్టు వేడుకల్లో చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి పాల్గొన నున్న నేపథ్యంలో ఆదివారం చల్లపల్లి గ్రామ పంచా యతీ కార్యాలయంలో జరిగిన గ్రామసభలో సర్పంచ్ కృష్ణకుమారికి అభినందనలు తెలిపారు. కార్యదర్శి పి.వి.మాధవేంద్రరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ సుధాకర్, వార్డుసభ్యులు బళ్ల లలితకుమారి, కంతేటి నళిని, సచివాలయ ఉద్యోగులు, కార్యాలయ సిబ్బందిని సర్పంచ్ కు శుభాకాంక్షలు తెలియచేశారు.

కృష్ణకుమారిని అభినందిస్తున్న ఉద్యోగస్తులు

శిలాఫలకం కూలిపోవడంపై ఫిర్యాదు

ఎస్సై కి ఫిర్యాదు చేస్తున్న వైసీపీ నాయకులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ రహదారి నిర్మాణానికి సంబం ధించిన శిలాఫలకం కూలిపోవడంపై వైసీపీ నాయకులు ఆందోళన వ్యక్తపరుస్తూ సోమవారం అవనిగడ్డ ఎస్సై కే శ్రీనివాసరావుకు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. సోమవారం కూలి ఉన్న శిలాఫలకాన్ని సందర్శించి ఎవరో దుండగులు కావాలని శిలాఫలకాన్ని ధ్వంసం చేశారని శిలాఫలకం పడిపోవడం వలన ఉద్దేశపూర్వకంగానే చేసినట్లు అనుమానాలు ఉన్నాయని తెలిపారు. గతంలో ఎన్నో ప్రభు త్వాలు పరిపాలించిన ఇటువంటి సంఘటనలు జరిగిన సందర్భాలు ఎప్పుడూ లేవని, ప్రజాప్ర తినిధుల పేర్లతో ఉన్న శిలాఫలకాన్ని మరలా ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకొని ప్రజ ప్రతినిధులకు గౌరవభంగం కాకుండా చూడాలని సంబంధిత అధికారులకు అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ గో రుముచ్చు ఉమా, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, ఎంపిటిసి సభ్యులు తోట గణేష్, బడే గంగాధర్ పాల్గొన్నారు.

శిలాఫలకాలు ధ్వంసం చేసే సంస్కృతి తమది కాదు : టిడిపి.

శిలాఫలకాలు పడగొట్టే సంస్కృతి తమది కాదని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు బండే రాఘవ తెలిపారు. సోమవారం అవనిగడ్డలోని అవనిగడ్డ కోడూరు రహదారి కోసం ఏర్పాటుచేసిన శిలాఫలకం పడిపోయిన స్థలాన్ని టిడిపి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిమెంట్ రాళ్లతో తాత్కాలికంగా నిర్మించిన శిలాఫలకం దిమ్మెకు ఏదైనా వాహనం తగిలి పడిపోయి ఉంటుందని, దాన్ని రాజకీయాలకు వాడుకోవటం సరైంది కాదని వైసిపి నాయకులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు ప్రసాద్, ఎలవర్తి ఆది, కొల్లూరి ఇమ్మానియేల్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో సిపిఎం సభ్యుడు మృతి

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండల పరిధి లోని నందమూరులో సిపిఎం సభ్యులు బొకినాల దానియేలు (76) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టివి లక్ష్మణస్వామి, కళ్ళం వెంకటేశ్వరరావు, ఉంగుటూరు, గన్నవరం మండల పార్టీ కార్యదర్శులు అజ్మీరా వెంకటేశ్వరరావు, మల్లంపల్లి ఆంజనేయులు గ్రామ పార్టీ నాయకులు కాపవరపు వెంకటేశ్వరరావు తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

రాజకీయాల్లో నైతిక విలువలకు కట్టుబడి ఉండాలి

ప్రజాశక్తి-ఉంగుటూరు : రాజకీయ నాయకులు నైతిక విలువ లకు కట్టుబడి ఉండాలని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు సూచించారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా సోమవారం ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామంలోని స్వర్ణభారత్ ట్రస్టులో వెంకయ్యనాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యార్లగడ్డను సాదరంగా ఆహ్వానించిన వెంకయ్యనాయుడు దాదాపు గంటన్నర సేపు వారిద్దరూ వివిధ అంశాలపై మాట్లాడుకున్నారు. రాజకీయాల్లో నైతిక విలువలతో పాటు మానవతా విలువలకు కట్టుబడి ఉండాలని, కులమతాల కతీతంగా ప్రభుత్వ నిబంధనలు మేరకు ప్రతిఒక్కరికీ పనులు చేసి పెట్టి మంచి పేరు సంపాదించుకోవాలన్నారు. మాతభాష అభివృద్ధికి కషి చేయాలని యార్లగడ్డకు సూచించారు.

అశ్వరావుపాలెం సర్పంచ్‌కు పరామర్శ

ప్రజాశక్తి-అవనిగడ్డ : అశ్వరావుపాలెం సర్పంచ్, విద్యానికేతన్ విద్యాసంస్థల అధినేత పంద్రాజు లంకమ్మ ప్రసాదును కే డి సి సి బ్యాంక్ కోడూరు మండల లీగల్ అడ్వైజర్, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు పరామర్శించారు. లంకమ్మ ప్రసాద్ శాస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటుండగా సోమవారం రాయపూడి తన మిత్ర బందంతో కలిసి లంకమ్మ ప్రసాద్ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా ఆయన కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు రాయపూడి తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు దాసినేని నాగరాజు, పార్టీ నాయకులు మతి సుబ్రమణ్యం, కటికల శివ నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి అన్నపురెడ్డి ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగించొద్దు : ఎస్ఐ

ప్రజాశక్తి-గుడివాడ : రోడ్ల వెంబడి చిరు వ్యాపారులు ట్రాఫిక్‌కు అంతరాయం సష్టించొద్దని ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్ అన్నారు. సోమవారం స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా పట్టణంలోని ప్రధాన రహదారులు వెంబడి ట్రాఫిక్ ఇబ్బందులు కారణమవుతున్న తోపుడుబండ్ల వారికి ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రసాద్ మాట్లాడుతూ రోడ్ల మీదకు వచ్చిన తోపుడుబళ్లను ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలని సూచించారు. పట్టణంలో వాహనాల రద్దీ భారీగా పెరిగిన నేపథ్యంలో వాహన దారులతో పాటుగా, చిరు వ్యాపారులు కూడా ట్రాఫిక్ ఇబ్బం దులు తలెత్తకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా మారిన ట్రాఫిక్ చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రత్నరాజు, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

విజయవాడలో సినీనటుడు విక్రమ్ సందడి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఈ నెల 15న తంగలాన్ చిత్రం ఐదు భాషల్లో విడుదలవుతుందని సినీనటుడు విక్రమ్ తెలిపారు. ఒక కొత్త

క్యారెక్టర్‌తో ఈ చిత్రంలో ప్రేక్షకులకు కనిపిస్తానని, దర్శకుడు రంజిత్ ఈ చిత్రాన్ని ఎంతో కష్టపడి తీశారన్నారు. తంగలాన్ చిత్రం ప్రమోషన్‌లో భాగంగా సోమవారం బందరు రోడ్డులోని ఒక హోటల్లో చిత్త యూనిట్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విక్రమ్ మాట్లాడారు. తంగలాన్ ఒక ఎమోషనల్ మూవీ అని కుటుంబ సమేతంగా ఈ చిత్రాన్ని వీక్షించవచ్చని చెప్పారు. సినీనటి మాళవిక మోహన్ ఒక కొత్త క్యారెక్టర్ లో కనిపిస్తారని చెప్పారు. లండన్ నుంచి వచ్చిన డేనియల్ ఈ చిత్రంలో ఒక పవర్ఫుల్ విలన్ పాత్రలో కనిపిస్తారని ఆయన నటన అద్భుతంగా ఉందన్నారు. సంగీత దర్శకుడు జీవి ప్రకాష్ ఈ చిత్రానికి ప్రాణం పోశారన్నారు. ఈ సమావేశంలో సహ నిర్మాత ధనుంజయ్ పాల్గొన్నారు. తొలుత విక్రమ్, మాళవిక మోహన్ గాంధీనగర్లోని బాబాయ్ హోటల్‌కు వెళ్లి టిఫిన్ చేశారు.

కోఆపరేటివ్ అధ్యక్షునిగా కృష్ణయ్య ఎన్నిక

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట, వత్సవాయి మండలాల టీచర్స్ కోఆపరేటివ్ సొసైటీ ఎన్నికల్లో యుటిఎఫ్ ప్యానల్ విజయ భేరి మోగించింది. సోమవారం ప్రెసిడెంట్‌గా ఎం కృష్ణయ్య, వైస్ ప్రెసిడెంట్‌గా సిహెచ్ఎస్ఎన్ మూర్తి, సెక్రటరీగా అజ్మీరు శ్రీనులను ఏకగ్రవంగా ఎన్నికయ్యారు. టీచర్స్ కోఆపరేటివ్ సొసైటీ ఎన్నికలలో విజయం సాధించిన యుటిఎఫ్ ప్యానల్ అభ్యర్థులను జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అభినందించారు.

సోనీ బ్రావియా 8 ఒఎల్ఇడి టెలివిజన్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: బ్రావియా 8 సిరీస్‌ని విడుదల చేస్తున్నట్టు సోనీ ఇండియా రీజనల్ ఇంఛార్జి ఎం.కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇది తమ అపూర్వ ఆదరణ పొందిన హోమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సిస్టమ్‌లకు విప్లవాత్మక జోడింపు అన్నారు. ఈ కొత్త సిరీస్ అత్యాధునిక ఓఎల్ఈడి సాంకేతికతను అధునాతన ఏఐ ప్రాసెసర్ ఎక్స్ఆర్‌తో మిళితం చేసి, సాటిలేని చిత్ర నాణ్యత, జీవితపు తరహా ఆడియో అనుభవాలను అందిస్తుందని తెలిపారు. ఆధునిక వీక్షకుల అభిరుచులకు అనుగుణంగా రూపొందించబడిన, బ్రావియా 8 సిరీస్ పర్ఫెక్ట్ బ్లాక్స్, ఖచ్చితమైన షాడో డిటైల్స్, డైనమిక్ కాంట్రాస్ట్‌ను అందిస్తుంది. అని తెలిపారు అకౌస్టిక్ సర్ఫేస్ ఆడియో ప్లస్, డాల్బీ విజన్ అట్మాస్, ప్రముఖ స్ట్రీమింగ్ సేవల సహకారంతో అభివద్ధి చేయబడిన వివిధ స్టూడియో కాలిబ్రేటెడ్ మోడ్‌లతో ధ్వనిని మెరుగుపరుస్తుంది అని తెలిపారు.అన్ని సోనీ షోరూం లలోనూ, ఎలక్ట్రానిక్ షోరూమ్‌లలో లభ్యమవుతుందన్నారు.

గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ ప్రత్యేక ఆఫర్లు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ ఆధ్వర్యంలో ఇబ్లూ శ్రేణి ఎలక్ట్రిక్ వాహనాలపై అద్భుతమైన మాన్‌సూన్ ఆఫర్లను అందిస్తున్నట్లు గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ సీఈవో హైదర్ అలీ తెలిపారు. సంస్థ కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆఫర్ల వివరాలను తె లియచేశారు. ఇబ్లూ శ్రేణి ఎలక్ట్రిక్ టూ, త్రీ వీలర్స్‌పై ప్రత్యేక ఆఫర్లు అందిస్తున్నామని తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రతి ఒక్కరికీ అందించాలనే ఉద్దేశంతో తమ సంస్థ ప్రత్యేక ఆఫర్లు అందిస్తుందన్నారు. ఇబ్లూ ఫియో, ఎక్స్ వాహనాలపై ఎక్స్ షోరూమ్ ధర రూ.99,999 ఉండగా ఇప్పుడు రూ.89,999 ప్రత్యేక తగ్గింపుతో అందిస్తున్నట్లు తెలిపారు. రు. 10వేలు తగ్గింపుతో అందిస్తున్నామని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అమరావతి నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: అమరావతి కాపిటల్ సిటీ అభివృద్ధి కాంక్షిస్తూ మాజీ జడ్పీటీసీ, పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ కాకాని శ్రీనివాసరావు కుమారుడు కాకాని భరత్ కుమార్ తన వంతు బాధ్యతగా రూ.1,00,116 చెక్కును పట్టణంలోని శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ నివాసంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు కాకాని శ్రీనివాసరావు, లగడపాటి ప్రవీణ్, నలమోలు వెంకట శివరామ ప్రసాద్, కొల్లా రఘురామయ్య పాల్గొన్నారు.

అవుట్‌ఫాల్ డ్రెయిన్ నిర్మాణం చేపట్టాలి

గ్రీవెన్స్‌లో అదనపు కమిషనర్‌కు కాశీనాథ్ వినతి

ఎసిజికి వినతిపత్రం అందజేస్తున్న కాశీనాథ్

ప్రజాశక్తి-విజయవాడ: కృష్ణలంక రణదివెనగర్ ప్రాంతంలో అవుట్‌ఫాల్‌డ్రెయిన్ నిర్మాణం చేపట్టాలని సిపిఎంరాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాద్ కోరారు. ఈమేరకు ఆపార్టీ నాయకులతో కలిసి నగరపాలకసంస్థ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో అదనపు కమిషనర్ డాక్టర్ ఎ మహేష్‌కు అవుట్‌ఫాల్ డ్రెయిన్ నిర్మాణం చేపట్టాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాశీనాద్ మాట్లాడుతూ కృష్ణలంక రణదివెనగర్‌లో అవుట్‌ఫాల్ డ్రెయిన్ నిర్మాణం చేపట్టాలని కోరారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టి, ఔట్‌ఫాల్ డ్రెయిన్ నిర్మాణాన్ని విస్మరించిన కారణంగా రణదివెనగర్ ప్రాంతంలోని గృహాల్లోకి డ్రెయినేజీ మురుగునీరు వచ్చి ముంపుకు గురిఅవుతున్నాయని అన్నారు. మురుగు కారణంగా ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. కృష్ణానది వరద ప్రవాహానికి ఇళ్లు మునగకుండా రిటైనింగ్‌వాల్‌ను నిర్మించారని, కానీ అవుట్‌ఫాల్ డ్రెన్ నిర్మాణాన్ని విస్మరించారని తెలిపారు. వరద నీటి ఊట రిటైనింగ్‌వాల్ పక్కన ఉన్న డ్రెనేజిలోకి కలుస్తుందన్నారు. దాదాపు ఏడడుగుల మేర డ్రైనేజి నీరు రణదివేనగర్‌లో ఆరుచోట్ల పేరుకుపోయి ప్రమాదకరంగా ఉందన్నారు. రిటైనింగ్ వాల్ పక్కన అవుట్‌ఫాల్ డ్రెన్ నిర్మాణం చేపట్టి, భూపేష్ గుప్తానగర్ సంపు వరకు డ్రెయిన్‌ను నిర్మించి సంపులో కలిపితే తప్ప సమస్య పరిష్కారం కాదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పుప్పాల కష్ణ, నగర కమిటీ సభ్యులు కోరాడ రమణ, స్థానిక నాయకులు రాజాన అప్పలనాయుడు, పెంటి కోటి, రాజా, కసర లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

దేశ సమైక్యతకు, సమగ్రతకు పాటుపడదాం

ప్రజాశక్తి-వన్‌టౌన్: దేశ సమైక్యత, సమగ్రతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు తెలిపారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ యంగ్ ఇండియా - సెక్యూలర్ అండ్ డెమొక్రటిక్ ఫోరమ్ ఆధ్వర్యంలో సోమవారం దేశ సమైక్యత ర్యాలీ నిర్వహించారు. 50వ డివిజన్ గొల్లపాలెంగట్టు ఆర్‌సిఎం హైస్కూల్ నుండి చేపట్టిన ఈ ర్యాలీని ఫోరమ్ సభ్యులు ఈ. హేమచంద్ ప్రారంభించారు. స్థానిక పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీలో పాల్గొని భారీ జాతీయ జెండాను చేతబూని స్వాతంత్ర్య సమరవీరులకు నివాళులు అర్పిస్తూ ముందుకు సాగారు. అరుణా హైస్కూల్ వద్ద ముగింపు సభలో డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు మాట్లాడుతూ స్వాతంత్ర్య అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ సమైక్యతకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు గాదె ఆదిలక్ష్మీ, వరలక్ష్మీ, ఆర్‌సిఎం స్కూల్ ఉపాధ్యాయులు వేణు, అరుణ హైస్కూల్ ఉపాధ్యాయులు పృథ్వీ, కెబి టాలెంట్ స్కూల్ హెడ్ మాస్టర్ భాష, ఎస్.ఆర్పీ స్కూల్ హెడ్ మాస్టర్ ప్రశాంత్, స్థానిక నాయకులు పి రాజు, జి నాగరాజు, సిహెచ్ దుర్గారావు, మహేష్, నిర్వాహకులు రవి, జీవన్, దివ్య, ప్రశాంత్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

కాచి చల్లార్చిన నీటిని తాగండి

చంద్రాల ప్రాథమిక వైద్యాధికారి సునీల్

ప్రజాశక్తి-మైలవరం: మండలంలో పలు గ్రామాలలో ఇప్పటివరకు 15 ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని చంద్రాల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ సునీల్ తెలిపారు. గత నెల 29వ తేదీ నుండి ఉచిత వైద్య శిబిరాలు కొనసాగిస్తున్నామని రోగులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేస్తున్నామన్నారు. జ్వరాల బారిన పడకుండా ఉండాలంటే చిన్నారుల నుండి వద్ధుల వరకు కాచి చల్లార్చిన నీటిని త్రాగాలన్నారు. ఇంటి పరిసరాలలో నీరు నిలవ లేకుండా చూసుకోవాలని పరిసరాలను ఎప్పటికప్పుడు శు భ్రపరుచుకోవాలి అన్నారు. భోజనానికి ముందు తర్వాత కాళ్ళ చేతులను శు భ్రపరుచుకోవాలన్నారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో నివాస గహాలలో ని ఫ్రిజ్ వెనకాల ఉన్న నీళ్లను ఎప్పటికప్పుడు తొలగించాలని కొబ్బరిబొండాలు, టైర్లు, డబ్బాలలో నీళ్ల నిలవ లేకుండా చేయాలన్నారు. జ్వర బాధితులు ఎవరైనా ముందుగా ప్రభుత్వ వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వ వైద్యులు సలహాలను పాటించి తమ విలువైన జీవితాలను కాపాడుకోవాలని సూచించారు.

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక అజిత్‌సింగ్‌నగర్‌లోని స్వర్గీయ కళ్ళే లలిత వీధిలో పేదలకు మహా అన్నసమారాధన కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కళ్ళే లలిత ట్రస్ట్ డైరెక్టర్లు కళ్ళే సీతా మహాలక్ష్మి పాల్గొని స్వర్గీయ కళ్ళే లలిత చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళ్ళే నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు పాల్గొని పేదలకు అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముప్పూరి హరీష్, ఎమ్.జశ్విన్, జి. ధ్రువన్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

ప్రజాశక్తి-తిరువూరు: వాహన చోదకులు మద్యం సేవించి వాహనాలు నడప రాదని తిరువూరు సర్కిల్ ఇన్స్ పెక్టర్ గిరిబాబు తెలిపా రు. స్థానిక రాజుపేట శివారు అష్టలక్ష్మి దేవాలయం వద్ద పోలీసులు వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వ హించారు. ఈసందర్భంగా సిఐ వాహనదారులకు ట్రాఫి క్ నిబంధనలపై అవగాహన కల్పించారు. సెల్ ఫోన్ లో మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని, అపరిమిత వేగంతో వాహనాలు నడపవద్దని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం నేరమని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, వాహనాల్లో డీజే సౌండ్ సిస్టం వాడవద్దని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. తిరువూరు సెక్టార్-1 ఎస్సై సత్యనారాయణ పాల్గొన్నారు.

మురుగు నుంచి కాపాడాలి

ప్రజాశక్తి-విజయవాడ: తారకరామానగర్‌ను మురుగు కూపం నుంచి కాపాడాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి.కృష్ణ కోరారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తారకరామానగర్ మురుగునీటి ముంపు బారి నుంచి కాపాడాలని, ఔట్‌ఫాల్ డ్రెయిన్ నిర్మించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో నగర కమిషనర్ ధ్యానచంద్రకు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణా మాట్లాడుతూ...వరదల నివారణకు రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి చేసిన ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు, మురుగునీటి పారుదలకు నిర్మించాల్సిన ఔట్‌పాల్ డ్రెయిన్ నిర్మాణాన్ని విస్మరించారని పేర్కొన్నారు. దీంతో గత కొన్నేళ్ల నుంచి తారకరామానగర్, భూపేష్‌గుప్తానగర్, రామలింగేశ్వర్‌నగర్ తదితర ప్రాంతాలు వర్షాకాలంలో, వరదల సమయములో మురుగునీటితో ముంచెత్తుతుంటుందని అన్నారు. దీని వల్ల ఈ ప్రాంతంలోని ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురిఅవుతున్నారని అన్నారు. వెంటనే ఔట్‌పాల్ డ్రెయిన్ నిర్మాణాన్ని చేపట్టి, పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తమ్మిన చంద్రశేఖర్, కోటిరెడ్డి, మోహన్‌రావు పాల్గొన్నారు.

ట్రై సైకిల్ అందజేత

ప్రజాశక్తి-భవానీపురం: 42వ డివిజన్ ప్రియదర్శిని కాలనీకి చెందిన పావని అనే వికలాంగురాలికి సుజనా ఫౌండేషన్ ద్వారా సోమవారం ట్రై సైకిల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, సుజన ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ వీరమాచినేని కిరణ్, మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య పాల్గొన్నారు.

ఎంపిడిఒ విశ్వనాథ్ బదిలీ

ప్రజాశక్తి-నందిగామ

నందిగామ ఎంపీడీవోగా పనిచేస్తున్న విశ్వనాథ్ బదిలీ అయ్యారు. సోమవారం సాయంత్రం ఎంపీడీవో విశ్వనాథకు ఎంపీపీ ఆకుల హనుమంతరావు ఆధ్వర్యంలో మండల పరిషత్ అధికారులు సిబ్బంది పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రాఘవ శర్మ, ఇఒపిఆర్‌డి పద్మజ్యోతి, సీనియర్ అసిస్టెంట్ నాగలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ మనీషా, క్లాక్ ఈశ్వర్, సర్పంచులు చెరుకూరు హైమారావు, కె.కృష్ణ పాల్గొన్నారు.

రంగనాథ్ జయంతి

ప్రజాశక్తి-మైలవరం

స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో గ్రంథాలయ శాస్త్ర పితామహులు పద్మశ్రీ డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కె అప్పారావు మాట్లాడుతూ గ్రంథాలయ శాస్త్ర అభివద్ధికి, పౌర గ్రంథాలయ చట్టాలను ప్రవేశపెట్టడంలో రంగనాథ్ విశేష కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి.రమేష్‌రెడ్డి, లైబ్రరియన్ టి సాంబశివరావు, డీన్ ఎం.శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో సిద్ధార్థ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-తిరువూరు

విజయవాడలో ఎంఎంటి నిర్వహించిన నేషనల్ లెవల్ కుంగు పూ అండ్ కరాటే ఓపెన్ ఛాంపియన్ షిప్ కప్ పోటీల్లో తమ విద్యార్థులు ప్రథమ స్థానాల్లో విజయం సాధించారని తిరువూరు సిద్ధార్థ స్కూల్ కరస్పాండెంట్ ఉప్పలపాటి చక్రపాణి తెలిపారు. రెండవ తరగతి విద్యార్థిని జె.చిహ్నాత గోల్డ్ మెడల్ సాధించగా, ద్వితీయ స్థానంలో కూడా రెండో తరగతి విద్యార్థి ని ఎ. దుహితాసాయి సిల్వర్ మెడల్ సాధించి నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఇద్దరు విద్యార్థునులను సోమవారం పాఠశాలలో చక్రపాణితో పాటు ఉపాధ్యా యులు అభినందించారు.

జిఓ నెంబర్ 117ను రద్దు చేయాలి : ఫ్యాప్టో

తోట్లవల్లూరు మండలంలో...

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : ఫ్యాప్టో ఆధ్వర్యంలో జీవో నెంబర్ 117ను రద్దు చేయాలని సోమవారం మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందించారు. ఉపాధ్యా యుల విషయంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పని సర్దుబాటు ప్రక్రియను ఉపాధ్యాయుల సంఘాల సూచనలను పరిగణలోకి తీసుకొని సర్దుబాట్లు చేయాలని వినతిలో పేర్కొన్నారు. పని సర్దుబాటు విషయంలో సీనియర్కు విల్లింగ్ అవకాశం కల్పించాలని, 70 శాతం అంగవైకల్యం కలిగిన ఉపాధ్యాయులను పని సర్దుబాటు నుండి మినహాయింపు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ ప్రక్రియను మండల స్థాయిలో మాన్యువల్ గా నిర్వహించాలని, స్టడీ లీవ్, వెటర్నటీ లీవ్ లో ఉన్న వారిని దీర్ఘకాలిక సెలవుల్లో ఉన్నవారిని ఉన్నచోట పని సర్దు బాటు నుండి వెసులుబాటు కల్పించాలని పేర్కొన్నారు. విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయ సంఘాలతో భౌతికంగా చర్చించి సర్దుబాటు విషయంలో నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మండల విద్యా శాఖ అధికారి కార్యాలయం ఎదుట ఫ్యాప్టో సభ్యులు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన కార్యక్రమం తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్పీ మనోహర్, మండల కార్యదర్శి యు. విజయ శ్రీ, ఏపీటీఎఫ్ మండల కార్యదర్శి కె పి రవికాంత్, జి ఎలీషా రావు, డిపిఆర్టియు కార్యదర్శి ఎం శ్రీనివాసరావు, ఎస్ టి యు కార్యదర్శి నాగేశ్వరరావు, బి టి ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రాజేష్ మండలం లోని అన్ని పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం** : పని సర్దుబాటు ప్రక్రియలో సీనియర్లకు అవకాశం కలిపించాలని డిమాండ్ చేస్తూ ఫ్యాప్టో నాయకత్వం, ఉపాధ్యాయులు సోమవారం గన్నవరం మండల ఎంఈఓ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో జిల్లా నాయకులు మరీదు వరప్రసాద్ మాట్లాడుతూ జిఓ 117, 128 ద్వారా కాకుండా 2020లో విడుదల చేసిన జిఓ 53 ప్రకారం పని సర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు. పని సర్దుబాటు ప్రక్రియలో సీనియర్లకు విల్లింగ్ అవకాశం కల్పించాలన్నారు. సీనియార్టీని లెక్కించి నప్పుడు ప్యానల్ నంబర్ లేదా ర్యాంక్ను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. పని సర్దుబాటు ప్రక్రియ మండల, డివిజన్ స్థాయి వరకే పరిమితం చేయాలన్నారు. మరో నాయకులు విద్యాసాగర్ మాట్లాడుతూ పని సర్దుబాటు చేయునప్పుడు ఉపాధ్యాయుడి స్వంత మేనేజ్మెంట్లో గల ఖాళీలలో భర్తీ చేసిన తర్వాతనే ఇతర మేనేజ్మెంట్లలో నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు** : ఐద్వా కంకిపాడు మండల శాఖ ఆధ్వర్యంలో విద్యారంగంలోని జీవో నెంబర్ 117 రద్దు చేయాలని, బోధనేతర పనుల నుండి ఉపాధ్యాయులను మినహాయిం చాలని, ప్లస్ టూ పాఠశాలల్లో పిజిటిలకు ప్రమోషన్లు ఇవ్వాలని తదితర డిమాండ్లతో కూడిన వినతులను తహసీల్దార్, ఎంఇఒ, ఎండిలకు అందిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జోగిరాజు, మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బుచ్చయ్య బాబు, శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు కెబికె గోపాల్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడ** : ప్రస్తుతం రాష్ట్ర విద్యాశాఖ చేపట్టిన పని సర్దుబాటు ప్రక్రియ గతంలో ఎన్నడూ లేని విధంగా వివాదాస్పదంగా గందర గోళంగా ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురి చేసేదిగా తయారైందని ఎస్‌టియు కృష్ణాజిల్లా అధ్యక్షా, కార్యదర్శులు డి.చంద్రశేఖర్, పి.ఇమ్మానునేయల్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మండల స్థాయిలో సాఫీగా నిర్వహించిన కొన్ని సర్దుబాట్ల ప్రక్రియను టీచర్ ఇన్ఫర్మేషన్ సిస్టం ద్వారా ఆన్లైన్ వివరాల సేకరణ పేరుతో తప్పులతడకగా ఉపాధ్యాయులు భయభ్రాంతులకు గురయ్యే విధంగా జాబితాలు వెలువరించారన్నారు. దీనిని తక్షణమే నిలిపివేసి, కింది స్థాయిలో మాన్యువల్‌గా పని సర్దుబాటు ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. అధికారులు నిర్ధారించిన కేడర్ సీనియారిటీ జాబితాలు ఒకరకంగా ఉండగా, విద్యాశాఖ ఆన్లైన్‌లో విడుదల చేసిన మిగులు టీచర్ల జాబితాలలో ఉద్యోగంలో చేరిన తేదీ ప్రకారం సీనియారిటీని లెక్కించి, గందరగోళానికి తెర తీశారన్నారు. మేనేజ్మెంట్ వారీ పని సర్దు బాటు చేయకుండా మున్సిపల్ జిల్లా పరిషత్ ఉపాధ్యాయులను కలిపి ఒకే గాటన కట్టి సర్దుబాటు చేయాలనుకోవడం సరికాదన్నారు. ఈ సర్దుబాటులకు అతి ముఖ్యమైన జీవోలు 117, 128 పురపాలక పాఠశాలలకు వర్తించక పోయినా, వాటి ప్రకారం బలవంతంగా విద్యాశాఖ సర్దుబాటును పురపాలక పాఠశాలలపై రుద్దడం సరికాదని, తక్షణమే దీనిని ఉపసంహరించి మేనేజ్మెంట్ వారీగా కింది స్థాయిలో మాన్యువల్ విధానంలో సర్దుబాటులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

గన్నవరం మండలంలో వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

కంకిపాడు మండలంలో వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు

చివరి భూములకూ సాగునీరందించాలి : సిపిఎం

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండలంలో చివరి భూములు వరకు సాగునీరు తక్షణమే అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు డిమాండ్ చేశారు. సోమవారం సాయంత్రం కోడూరులో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రామకృ ష్ణాపురం, ఇరాలి, హంసలదీవి, ఉల్లిపాలెం, పాలకాయతిప్ప, సాలెంపాలెం, మందపాకల, పోటుమీద గ్రామాలలోని చివరి భూముల వరకు సాగునీరు అందించాలని అన్నారు. ఒక పక్క వరదలు బాగా పెరిగి ప్రాజెక్టులలో నీరు సముద్రంలోకి వదులుతున్నారని, కానీ రైతులు పంటలు పండించుకోవడానికి మాత్రం సాగునీరు అందించడం లేదన్నారు. వీటికి తోడు కోడూరు మండలంలో అవుట్ ఫాల్స్ స్లూయిస్ వ్యవస్థ సరిలేక సక్రమంగా పండించుకుంటున్న వరి పంట ముంపునకు గురై గత మూడు నాలుగు సంవత్సరాల నుంచి రెండు, మూడు వేల ఎకరాలకు చెందిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఇప్పటికైనా స్థానిక ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే రైతులకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వై.మధు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కరిముల్లా, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఆవుల బసవయ్య, కోడూరు మండలం కార్యదర్శి పోలాబత్తిన మోహనరావు, కోప్పనాతి తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్, ఎంఎల్ఎ బోడే ప్రసాద్

15న ఉయ్యూరులో ముఖ్యమంత్రితో అన్నక్యాంటీన్ ప్రారంభం

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఉయ్యూరులో అన్నక్యాం టీన్ను ఈనెల 15 సాయంత్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. స్థానిక శివాలయం రోడ్డులో పాత వాటర్ ట్యాంక్ సమీపాన ఏర్పాటు చేస్తున్న అన్నక్యాంటీన్ పనులను పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్, పలు ప్రభుత్వ శాఖల అధికారులతో కలసి సోమవారం పరిశీలించారు. పారిశుధ్యం తదితర అంశాలపై నగరపంచాయతీ కమిషనర్ వెంకటేశ్వం రావుకు పలు సూచనలు చేశారు. ఇతర ఏర్పాట్లపై మున్సిపల్ శాఖ అడిషనల్ డైరెక్టర్ అనూరాధ, ఉయ్యూరు ఆర్డీవో డి.రాజు ఇతర శాఖల అధికారులకు సూచన లిచ్చారు. ఈసందర్భంగా అధికారులతో సమీక్ష నిర్వహించి ఏర్పాట్లపై సూచనలు చేశారు. నగర పంచాయతీ చైర్మన్ వి.సత్యనారాయణ పలువురు టీడీపీ నా యకులు పాల్గొన్నారు.

జగన్‌కు స్వాగతం

ప్రజాశక్తి-గన్నవరం : బెంగుళూరు నుండి ఇండిగో విమానంలో గన్నవరం విమానాశ్రయానికి సోమవారం మాజీ సిఎం వైఎస్.జగన్ మోహన్ రెడ్డి, వైఎస్ భారతి చేరుకున్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన తాడేపల్లి లోని తన నివాసానికి బయల్దేరి వెళ్లారు.

కేరళ విపత్తు బాధితులకు విరాళాల సేకరణ

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : కేరళలోని వయనాడ్ వరద బాధితుల సహాయార్థం రైతు, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం విరాళాలను సేకరించారు. కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శివ నాగేంద్ర మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మానవతా దృక్పథంతో ఆలోచించి వరద బాధితుల సహాయార్థం విరివిగా విరాళాలు అందించాలని కోరారు. గ్రామంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు దుకాణాలు చిల్లర వర్తక వ్యాపారులు ప్రజల నుంచి విరాళాలను సేకరించారు. జుజ్జువరపు యోసేపు, కంభం కొండలు, ఒంద్రు నాగేశ్వరరావు, గుడిసె బుల్లయ్య తదితర రైతు కౌలు సంఘం నాయకులు పాల్గొని విరాళాలు సేకరించారు.

విరాళాలు సేకరిస్తున్న దృశ్యం

'మీకోసం'లో 94 అర్జీలు స్వీకరణ

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రజా సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వాటి పరిష్కారానికి సకాలంలో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'మీకోసం' కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల సమస్యలను ఎంతో ఓపిగ్గా విని సంబంధిత అధికారు లను పిలిపించి వారి సమస్యలను పరిష్కరించేందుకు కషి చేయాలని సూచించారు. వివిధ ప్రాంతాల ప్రజలు ఎన్నో ప్రయాసలకు ఓర్చుకొని జిల్లా కేంద్రానికి వస్తుంటారని వారి పట్ల సానుకూల దకృథంతో వ్యవహరించి వారి సమస్యలను అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలన్నారు. జిల్లాలో 8 కోర్టు ధిక్కరణ కేసులు ఉన్నాయని, వాటికి ప్రాథమిక దశలోనే కౌంటర్లు దాఖలు చేసి ముగించే మార్గం చేయాలన్నారు. ప్రజల నుండి మొత్తం 94 అర్జీలను జిల్లా యంత్రాంగం స్వీకరించింది.

నులిపురుగుల కరపత్రాల ఆవిష్కరణ

ఈనెల 20వ తేదీన జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం సందర్భంగా ముందస్తుగా ప్రచారం నిమిత్తం గోడ పత్రాలను, కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అలాగే హెచ్ఐవి స్థితిగతులను, తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేసే గోడపత్రాలను కూడా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు, కిశోర బాలల కడుపులో నులిపురుగులు ఉన్నట్లయితే పోషకాహారం లోపం, రక్తహీనత వల్ల నీరసంగా ఉంటారని, శారీరకంగా మానసికంగా ఎదుగుదల లోపాలు కలిగి ఉంటారని చెప్పారు. ఈ పరిస్థితి నుండి బయట పడాలంటే అన్ని అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాలలలో ఉచితంగా ఇవ్వబడే 400 మిల్లీగ్రాముల ఆల్బెండజోల్ మాత్రలను వినియోగించి నులిపురుగుల సంక్రమణను సులభంగా నిర్మూలించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఆనంద్ కుమార్, డ్వామా పీడీ సూర్యనారాయణ, డిఎస్ఓ పార్వతి, డిపిఓ నాగేశ్వరరావు నాయక్, డి ఎం హెచ్ ఓ డాక్టర్ గీతాబాయి,జిల్లా విద్యాశాఖాధికారి తాహెరా సుల్తానా,ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారి శ్రీనివాసరావు, జిల్లా ఉద్యాన అధికారి జే.జ్యోతి, సిపిఓ గణేషు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పని సర్దుబాటులో అసంబద్ధతలను తొలగించాలి : ఫ్యాప్టో

ప్రజాశక్తి-మైలవరం : ఫ్యాప్టో రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపుమేరకు పలు మండల కేంద్రాల్లో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. జి.కొండూరు మండలంలో ఎంఇఒ పి.వి.నరసింహారావుకు వినతిపత్రం అందజేశారు. ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సుందరయ్య మాట్లాడుతూ 117 జిఒ రద్దు చేయాలనికోరారు. ప్రభుత్వం పని సర్దుబాటులో 117 జిఒ ఆధారం చేయడం వల్ల ఎక్కువ మంది ఉపాధ్యాయులు స్థాన చలనానికి గురికావాల్సి వస్తుందన్నారు. ముఖ్యంగా అప్పర్ ప్రైమరీ పాఠశాలలో ఇప్పటి వరకు ఉన్న సబ్జెక్ట్ టీచర్లు సుదూర ప్రాంతాల వెళ్లాల్సి వస్తుందన్నారు. పని సర్దుబాటు 117 జిఒ ద్వారా కాకుండా 53 జీవో ప్రకారం చేయాలని డిమాండ్ చేశారు. 70 శాతం అంగ వైకల్యం ఉన్న ఉపాధ్యాయులకు పని సర్దుబాటు నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు నాయకులు రాఘవరాజు, ఎస్‌టియు నాయకుడు కె.శ్యాం ప్రసాద్, ఝాన్సీ, జె.రామకృష్ణ, లావణ్య, రాజమణి, ఎస్.శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నం మండల

జి.కొండూరులో వినతిపత్రం ఇస్తున్న ఫ్యాప్టో నాయకులు

విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట సోమవారం ఉపాధ్యాయ సంఘాల నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. జీవో నెంబర్ 117, 128ను రద్దుచేసి శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగోన్నతులు కల్పించాలని, పని సర్దుబాటును నిలిపివేయాలని కోరుతూ జీవో ప్రతులను తగులబెట్టి తమ నిరసన తెలిపారు. అనంతరం ఇబ్రహీంపట్నం ఎంఈఓ సిహెచ్ పుష్పలతకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఎఫ్‌ఎపిటిఒ చైర్మన్ సయ్యద్ ఖాసిం, మండల ఫ్యాప్టో నాయకులు రెడ్ స్టార్, వి నరేంద్ర, బి అమర్ నాయక్, కె.శ్రీనివాసరావు ఎన్ శ్రీనివాసరావు, ఆర్మ్ స్ట్రాంగ్, కృష్ణారావు, పాషా, దుర్గాప్రసాద్, కుసుమకుమారి తదితరులు పాల్గొన్నారు. **గంపలగూడెం:** స్థానిక విద్యాశాఖ అధికారి పివిడిఎల్ నరసింహారావుకు వినతిపత్రం సమర్పించినఙు. ఇ కార్యక్రమంలో యుటిఎఫ్ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు. **విస్సన్నపేట:** డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి టి.అరుణ ఆధ్వర్యంలో ఎంఈఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి విసిహెచ్‌వి సూర్యనారాయణ్, మండల అధ్యక్షులు కె చైతన్య, డిటిఎఫ్ మండల అధ్యక్షులు రామారావు, ఎస్‌జిటియుఎఫ్‌బి బాల్య, ఎస్‌టియు అధ్యక్షులు ఎం.రవిచంద్ర, పిఆర్‌టియు నరసింహారావు పాల్గొన్నారు. **నందిగామ:** నందిగామ తహశీల్దారు కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. అనంతరం మండల విద్యాశాఖాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు ఎం.నాగేశ్వరావు, బెనర్జీ, బి రమణయ్య, సిహెచ్ నరసింహారావు, యలమందయ్య, నాగులమీర, శ్రీధర్, కిషోర్, మౌలాలి, జిలాని, లక్ష్మీనారాయణ, రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.

సాగునీరు విడుదల

ప్రజాశక్తి-వత్సవాయి: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా టిడిపి ప్రభుత్వం పని చేస్తుందని స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు. పోలంపల్లి లిఫ్ట్ స్కీమ్ వద్ద పోలంపల్లి, పెంట్యాలవారిగూడెం ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీటిని సోమవారం ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎత్తిపోతల పథకం చైర్మన్ పెంటేల వెంకటేశ్వర్‌రావు, టిడిపి అధ్యక్షుడు వడ్లమూడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** మండలంలోని గౌరవరం వద్ద ఎన్‌ఎస్‌పి కాలువ లాకుల వద్ద ఎమ్మెల్యే రాజగోపాల్ గేట్లు ఎత్తి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి ఖరీఫ్ సాగుకు నీరు అందక రైతులు పడుతున్న ఇబ్బందులు నేడు తొలగిపోయాయన్నారు.

వ్యాధులు ప్రబలకుండా చూడాలి : సిపిఎం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు కోటా కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, షేక్ గౌస్ ఎయా కోరారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో సోమవారం సచివాలయ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ట్యాంకులను క్లోరినైజేషన్ చేయటంతో పాటు డ్రైనేజీ కాలువలను తీయాలని బ్లీచింగ్ చల్లించాలని పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు.



గాలిబ్‌రావు వర్ధంతి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: సామల గాలిబ్‌రావు 4 వర్ధంతి కార్యక్రమం కొండపల్లి సిపిఎం కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం కొండపల్లి టౌన్ కార్యదర్శి ఎం. మహేష్ మాట్లాడుతూ పేదల ఇళ్ల స్థలాల కోసం, విటిపిఎస్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై అనేక ప్రజా పోరాటాలు గాలిబ్‌రావు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో సామల వెంకట్రావమ్మ, జెవివి నాయకులు పెట్ల కామేశ్వరావు, ఇర్లా కొండలరావు, బాడిశ వెంకటేశ్వరరావు, కె బేబీ సరోజిని, లింగాల పార్వతి, పాటల శ్రీను, సుజాత తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల పట్టణంలో మార్కెట్ యార్డ్ వద్ద సోమవారం తెల్లవారుజామున ఆగి ఉన్న లారీని స్కూటీ ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ నుంచి ఖమ్మం వైపు వెళు తున్న పైపుల లారీ కంచికచర్ల మార్కెట్ యార్డ్ సమీపంలోకి వచ్చేసరికి మరమ్మతుల కారణంగా ఆగింది. తెల్లవారుజామున 3:45 గంటల ప్రాంతంలో పరిటాల గ్రామానికి చెందిన ముంగి సీతయ్య స్కూటీపై వెళుతూ ఆగి ఉన్న లారీని ఢీకొట్టాడు. దీంతో తీవ్రంగా గాయపడిన సీతయ్య అక్కడికక్కడే మృతిచెందాడు.కంచికచర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కేరళ బాధితులకు విరాళాల సేకరణ

ప్రజాశక్తి-కంచికచర్ల: కేరళ వరద బాధితులకు అండగా సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం విరాళాలు సేకరించారు. స్థానిక మెయిన్ రోడ్డు, రైతుబజార్ సెంటర్‌లలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రూ.8,478 నగదు వచ్చినట్లు వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి కోట కల్యాణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం.సోమేశ్వరరావు, సిఐటియు మండల కార్యదర్శి బి.భూషణం, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు గోపి, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

క్వారీ కార్మికునికి మెరుగైన వైద్యం అందించాలి

సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ

ప్రజాశక్తి-విజయవాడ, కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల గ్రామ పరిధిలోని పవన్ క్రషర్స్ సంస్థలో పనిచేస్తున్న కార్మికుడు చిన్నకొమ్ముల గౌడ్ ఆదివారం జరిగిన ప్రమాదంలో బండరాళ్లు తగిలి రెండు కాళ్లు విరిగాయి. అతనికి మెరుగైన వైద్యం అందించాలని తగిన నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సిహెచ్ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయవాడ పటమటలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికుడిని సిపిఎం నాయకులు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని యాజమాన్యం మెరుగైన వైద్యం అందించేటట్లు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పవన క్రషర్స్‌లో గత ఐదేళ్లుగా ఒరిస్సా కి చెందిన చిన్న కొమ్ముల గౌడ్ పని చేస్తున్నారని, అందులో పని చేస్తున్న 50 మంది పైగా కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ తదితర చట్టాలు యాజమాన్యం అమలు చేయడం లేదని చెప్పారు. 26 రోజులకు ముందు ఇదే యజమానికి చెందిన క్వారీలో యాజమాన్య నిర్లక్ష్యం వల్ల తీవ్ర ప్రమాదం జరిగి ముగ్గురు

కార్మికుడిని పరామర్శిస్తున్న డి.వి.కృష్ణ, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్

కార్మికులు చనిపోయారని, అరకొర పరిహారం ఇచ్చి చేతులు దులుపుకున్నారని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా జోక్యం చేసుకొని వరుస ప్రమాదాలకు కారణమైన పవన్ క్రషర్స్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, క్వారీలు, క్రషర్లలో వరుస ప్రమాదాలపై సమగ్ర విచారణ జరిపించాలని, ప్రతి కంకర క్వారీ క్రషర్స్ లో భద్రతా చర్యలు గురించి ఆడిట్ చేయాలని డిమాండ్ చేశారు. చిన్న కొమ్ముల గౌడ్‌కి మెరుగైన వైద్యం అందించాలని, నష్టపరిహారం ఇవ్వాలని, ఆయన తిరిగి కోలుకునే వరకు కుటుంబ జీవనానికి, వైద్యానికి అవసరమైన ఆర్థిక సహకారాన్ని అందించాలని కోరారు.

టిడిపిలోకి ముగ్గురు వార్డు సభ్యులు

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల గ్రామ పంచాయతీలో మరో ముగ్గురు వార్డు సభ్యులు సోమవారం టిడిపిలో చేరారు. కంచికచర్ల గ్రామ పంచాయతీలో 20 వార్డులకు సర్పంచ్‌తో పాటు 17 వార్డులు వైసిపి మద్దతుదారులు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు సమక్షంలో వార్డు సభ్యులు ఉప్పు స్వామి, దాసరి పూజ్యవతి, చన్నంశెట్టి కుమారి, దాసరి రాజా టిడిపిలో చేరారు.

డ్రగ్స్ రహిత దేశంగా తీర్చిదిద్దాలి

ప్రజాశక్తి-మైలవరం: డ్రగ్స్ రహిత దేశంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని డాక్టర్ లక్కిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి రంగారావు అన్నారు. నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ వాడటం వల్ల కలిగే అనర్థాల గురించి ర్యాలీ నిర్వహించి, మానవహారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఫణి కుమార్, యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ మన్నే స్వామి పాల్గొన్నారు.

వేదాద్రి-కంచల ఎత్తిపోతలకు మరమ్మతులు చేయాలి

ఆర్‌డిఒ కార్యాలయం వద్ద రైతు సంఘం ధర్నా

అధికారికి వినతిపత్రం ఇస్తున్న రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి- నందిగామ: వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకానికి వెంటనే మరమ్మతులు చేపట్టి రైతులకు సాగునీటి వసతి కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు నందిగామ ఆర్‌డిఒ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీఒకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి పివి ఆంజనేయులు, చనుమోలు సైదులు మాట్లాడుతూ 2004లో ప్రారంభమైన వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకం రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద పంపింగ్ స్కీమ్ అని అన్నారు. ఈ స్కీమ్ కింద నాలుగు మండలాల పరిధిలో 17, 866 ఎకరాల సాగు భూమి విస్తీర్ణంలో ఉందన్నారు. 2018 నుండి మోటార్లు పాడైపోయి పనిచేయడం లేదన్నారు. సాగునీటి వసతి లేక రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం, నీటిపారుదల శాఖ వెంటనే స్పందించి వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకానికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె గోపాల్, వేల్పుల ఏసోబు, కర్రీ వెంకటేశ్వరరావు, బి లాజరు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సయ్యద్ ఖాసిం, రైతు సంఘం నాయకులు తుమ్మల నాగేశ్వరరావు, గుదే నర్సింహారావు, నల్లాని శ్రీనివాసరావు, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు గోపీనాయక్, జె దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ అసిస్టెంట్ మృతి

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేయుచున్న ఎల్లాప్రగడ వెంకట నరసింహం అనారోగ్యంతో విజయవాడ మణిపాల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతిచెందారు. వెంకట నరసింహం విధులు బాధ్యతాయుతంగా, క్రమ శిక్షణతో నిర్వహించేవారు. ఆయన మృతికి మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు నివాళు లర్పించారు.

పాఠశాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-వత్సవాయి: అజ్మీరు వీరభద్రయ్య తులశమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మక్కపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి ట్రస్ట్ ప్రతినిధులు, రామావతు జయశ్రీ, బాణావతు లక్ష్మీ దుర్గ, అజ్మీరు జయప్రకాష్, పూర్వ విద్యార్థి, జీవశాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న అజ్మీరు శ్రీనివాసరావు రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని ప్రధానోపాధ్యాయులు చిత్రాల వెంకటేశ్వరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా అజ్మీరు శ్రీనివాసరావు మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో కూడా సేవలు కొనసాగిస్తామని తెలిపారు.

జీవ ఇంధనం పర్యావరణానికి అనుకూలం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: జీవ ఇంధనాలు పర్యావరణానికి అనుకూలంగా స్థిరమైన అభివృద్ధికి ఉపయోగపడతాయని హిందూస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ ఆయిల్ కంపెనీ డీజీఎం కె.రమేష్ బాబు అన్నారు. ప్రపంచ జీవ ఇంధన దినోత్సవాన్ని పురస్కరించుకుని కొండపల్లి పారిశ్రామికవాడలోని హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ కంపెనీలో సోమవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ జీవ ఇంధనం చమురు వంటి శిలాజ ఇంధనాల నిర్మాణంలో చాలా నెమ్మదిగా సహజ ప్రక్రియల ద్వారా కాకుండా, బయోమాస్ నుంచి తక్కువ వ్యవధిలో ఉత్పత్తి చేయబడిన ఇంధనం అని చెప్పారు. కాలుష్యాన్ని తగ్గించడానికి, ఇంధన భద్రతను మెరుగుపర్చడానికి జీవ ఇంధనాలు దోహద పడతాయన్నారు. జీవ ఇంధనాన్ని మొక్కల నుంచి లేదా వ్యవసాయ, గృహ లేదా పారిశ్రామిక జీవ వ్యర్థాల నుంచి ఉత్పత్తి చేయవచ్చని తెలిపారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 7
మంగళవారం 13 ఆగస్టు 2024

సమస్యపై ధైర్యంగా ఫిర్యాదు చేయండి : ఎస్పి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసల్ సిస్టమ్ ,మీ కోసం అర్జీల పరిష్కార విషయంలో ఎటువంటి రాజీ లేదని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర రావు స్పష్టం చేశారు.సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని, ఏ సమస్య అయినా ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చున్నారు. సమస్యలతో వచ్చిన బాధితుల నుండి ఫిర్యాదులు స్వీకరించే క్రమంలో చిరునవ్వుతో ఆ ఫిర్యాదును స్వీకరించి, మనస్ఫూర్తిగా వారి సమస్యను గూర్చి మాట్లాడితే అక్కడే వారి సమస్యలు సగం పరిష్కారం అయినట్లుగా ప్రజలు భావిస్తారన్నారు. ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యను విని సానుకూలంగా స్పందించి న్యాయం చేస్తామనే నమ్మకాన్ని వారిలో కలిగించాలన్నారు. జిల్లా నలుమూలల నుండి మొత్తం 43 ఫిర్యాదులు అందాయని ఎస్పీ కార్యాలయ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీదారుల సమస్యలు వింటున్న కృష్ణాజిల్లా ఎస్పి గంగాధరరావు

15 నుంచి రెవెన్యూ సదస్సులు : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్(కృష్ణా) : జిల్లాలో రెవెన్యూ సదస్సులు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. జిల్లాలో రెవెన్యూ సదస్సులు నిర్వహణపై జిల్లా కలెక్టర్ సోమవారం రెవెన్యూ అధికారులతో కలెక్టరేట్లో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఈనెల 15 నుండి రెవిన్యూ సదస్సులు నిర్వహించుటకు అన్ని చర్యలు తీసుకోవాలని, రెవెన్యూ సదస్సుల నిర్వహణలో ప్రభుత్వ విధివిధానాలు పాటించాలన్నారు. మొదట రీ సర్వే చేపట్టని గ్రామాల్లో, చిన్న గ్రామాల్లో, పెద్దగా భూ సమస్యలు లేని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ఒక్కొక్క రెవిన్యూ సదస్సుకు మధ్యలో రెండు మూడు రోజుల గ్యాప్ ఉండేలా చూడాలన్నారు. గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించడానికి ముందుగా రెవిన్యూ టీములు గ్రామంలో పర్యటించి స్థానికంగా భూ సమస్యలు గుర్తించాలని, వాటి పరిష్కారానికి చేపట్టవలసిన చర్యల గురించి అవగాహన కల్పించుకోవాలని అన్నారు. అర్జీదారునికి అర్థమయ్యే రీతిలో తెలుగులో స్పష్టంగా ఎండార్స్మెంట్ ఇవ్వాలని, వారి సమస్య ఎన్ని రోజులకు పరిష్కారం అవుతుందో పేర్కొనాలని, ఈ విధానం చాలా సమస్యల పరిష్కారానికి దోహదం చేస్తుందన్నారు. డిఆర్ఓ ఇంచార్జ్ శ్రీదేవి, బందర్ ఆర్డీవో ఎం. వాణి, బంటుమిల్లి, మచిలీపట్నం, గుడివాడ, కంకిపాడు, పెనమలూరు తాసిల్దార్లు జూమ్ కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు.

పంటల వివరాలు నమోదు చేయించుకోవాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులు పంటల వివరాలు నమోదు చేయించు కోవాలని మండల వ్యవసాయాధికారిణి కె.సాయిసింధు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులు తమ గ్రామ పరిధిలో ఉన్న గ్రామ రైతు సేవా కేంద్రాలవద్ద పంట వివరాలు తెలియచేయాలన్నారు. వ్యవసాయ సహాయకులు మీ పొలం వివరాలు, పంట రకం, విస్తరణ ఈ పంట యాప్ ద్వారా నమోదు చేస్తారని తెలిపారు. వరి, చెరకు, అరటి పసుపు, ఏ పంట వేసిన నమోదు చేస్తారని వివరించారు. కౌలు రైతులకు సీఈఆర్సీ కార్డులు గ్రామ రెవెన్యూ అధికారి ద్వారా తీసుకుంటే వారి పంట కూడా నమోదు చేస్తారని వివరించారు. సెప్టెంబర్ 15వ తేదీ లోపుగా ఈ పంట క్రాప్ యాప్‌లో పంట నమోదు చేసుకోవాలని రైతులను కోరారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



వినతిపత్రం అందిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

ప్రజాశక్తి-ఉంగుటూరు : మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు అవసరమైన గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలని సిఐటియు జిల్లా నాయకులు కె రామరాజు డిమాండ్ చేశారు. సోమవారం మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం మండల సమావేశం సంఘ అధ్యక్షులు కోటేశ్వరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా ఇదే వృత్తిని నమ్ముకుని పనిచేసే కార్మికులను కొన్ని పాఠశాలల్లో తమ ప్రభుత్వం అదికారంలోకి వచ్చింది తమ పార్టీ వారిని పనిలో పెట్టుకుంటాం.. మీరు మానేయాలి అని అధికార పార్టీ నాయకులు మాట్లాడటం సరికాదని అన్నారు. అదే విధంగా మెనూలో ప్రభుత్వం చేసిన మార్పులకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని కోరారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టి వి లక్ష్మణస్వామి మాట్లాడుతూ మెనూ అమలు చేయడానికి ఏజెన్సీ నిర్వాహకులు పుస్తెలు తనఖాలు పెట్టి అమలు చేయవలసి వస్తోందన్నారు. ఇప్పటికైనా మెనూ అమలుకు అనుగుణంగా చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంఇఓ-2 జె సాంబశివరావు కు అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు, సంఘ కార్యదర్శి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ మండలం పులిగడ్డ గ్రామంలో లారీ డ్రైవర్ అద్దంకి ఏసుబాబు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం మండలి బుద్ధ ప్రసాద్ తనయుడు నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఏసుబాబు కుమారుడు నాగసాయి మునిని పరామర్శించి రూ 4వేల ఆర్థిక సహాయం అందజేశారు. పేదరికం కారణంగా సైకిల్ మెకానిక్‌గా పని చేసుకుంటున్న మునికి అండగా ఉంటామని వెంకట్రాం భరోసా ఇచ్చారు. అనంతరం పులిగడ్డ గురుకుల పాఠశాల రోడ్లో అనారోగ్యంతో బాధపడుతున్న గ్రామ ప్రముఖులు నిండు వెంకటేశ్వరరావును కూడా పరామర్శించారు. అదేవిధంగా పులిగడ్డ పల్లిపాలెం లో ఇటీవల సైకం లక్ష్మీ మృతి చెందగా వారి కుమారులు సైకం శేషుబాబు గోపాల స్వాములను కూడా వెంకట్రాం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మండల రామ్మోహన్ రావు, జనసేన టిడిపి నాయకులు మండలి దయాకర్ మండలి రామకోటి, నాగిడి రాంబాబు, మండలి సుదీర్, బలరాం పాల్గొన్నారు

డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గంలోని పట్టణాలు, గ్రామాల్లో అంతర్గత రహదారుల అభివద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడులో సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ సుమారు 60 లక్షల నిధులతో ప్రసాదంపాడులో సిసి రోడ్డు, డ్రైనేజీ పనులు చేపట్టినట్లు చెప్పారు. వీటి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, వేగవంతం గా నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కొల్లా ఆనంద్, సీనియర్ నాయకులు గూడవల్లి నరసయ్య పాల్గొన్నారు.

సాంకేతికతోనే ఫార్మా కంపెనీలలో అవకాశాలు

- జాతీయ సదస్సులో వక్తలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ కళాశాల, ఇండియన్ ఫార్మసిటికల్ అసోసియేషన్ గుడ్లవల్లేరు సంయుక్తంగా అడ్వాన్స్మెంట్స్ ఇన్ గ్రాన్యులేషన్ టెక్నిక్స్ ఫర్ ఫార్మసిటికల్ ఇండస్ట్రీస్ అనే అంశంపై జాతీయ సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ సదస్సుకు కన్వీనర్ గా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావు, కోఆర్డినేటర్‌గా డాక్టర్ బాలకష్ణ , డాక్టర్ పి రవిష, ప్రెసిడెంట్, ఐపీఎ, వ్యవహరించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా జి కిరణ్ కుమార్, సీనియర్ ప్రాసెస్ టెక్నాలజిస్ట్ , గ్లాట్ సిస్టం ప్రైవేట్ లిమిటెడ్ పూణే నుండి విచ్చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి జీ కిరణ్ కుమార్ ఫార్మా పరిశ్రమలలో గల వివిధ విభాగాలు, వాటి పనులు బాధ్యతల గురించి వివరించారు, అలాగే ఔషధాన్ని రూపొందించడంలో వివిధ ప్రక్రియలను వాటికి ఉపయోగించే రకరకాల సాధనాలను మిషిన్లను విపులంగా విసిదీకరించారు. అలాగే ఫార్మా పరిశ్రమలలో గల అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే సాంకేతిక నైపుణ్యాలు ఎంతో అవసరం అని తెలిపారు. చివరగా విద్యార్థులకు నిర్వహించిన ఫార్మా క్విజ్ లో గెలిచిన విద్యార్థులకు మెమెంటో మరియు ప్రశంసా పత్రం బహుకరించారు. ముఖ్య అతిధిని మెమెంటో బహుకరించి సత్కరించారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు సదస్సు కో-ఆర్డినేటర్ డాక్టర్ టి బాలకష్ణ, అధ్యాపకులు డాక్టర్ ఎస్కే అమీనాభి, డాక్టర్ పి రవిష, డాక్టర్ టి ప్రశాంతి, బి సత్య శ్రీ, డాక్టర్ ఏ సాయి దాత్రి, డాక్టర్ వి రజిని కే పరిమళ తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లు తున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి నిత్యాన్న దాన పథకానికి గుంటూరుకు చెందిన దొడ్డపనేని తనూజ పేరు మీద ఆమె తల్లిదండ్రులు దొడ్డపనేని బసవ పున్నారావు, లక్ష్మీ సుజాత దంపతులు 1,00,116 రూపాయలు సోమవారం ఆలయ అధికారులకు అందజేశారు. దాతలను ఆలయ మర్యాదలతో అధికారులు సత్కరించారు.

మాతృభాషకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలి

ప్రజాశక్తి - కంకిపాడు : పెనమలూరు మండలం తాడిగడప మున్సిపాలిటీలోని ఎం. కన్వెన్షన్‌లో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా మోదీ ఆవిష్కరించిన పుస్తకాలను అతిథులకు అందజేశారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొదటి ప్రాధాన్యం మాతభాషకు ఇవ్వాలని అన్నారు. విద్యా విధానంలో మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి రాజకీయ నాయకుడు ప్రజా సిద్ధాంతం , విలువలు, సంప్రదాయం నేర్చుకోవాలని, కుటుంబ సభ్యులను ఏ ఒక్క రాజకీయ నాయకుడు విమర్శించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారధి, పెనమలూరు ఎంఎల్ఎ బోడే ప్రసాద్, మైలవరం ఎంఎల్ఎ వసంత కృష్ణప్రసాద్, గన్నవరం ఎంఎల్ఎ యార్లగడ్డ వెంకట్రావు, అవనిగడ్డ ఎంఎల్ఎ మండలి బుద్ధప్రసాద్, కైకలూరు ఎంఎల్ఎ కామినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి-గుడివాడ : ఎమ్మెల్యే వేనిగండ్ల రాము ఆధ్వర్యంలో సోమవారం స్థానిక 35వ వార్డులో శ్రమదానం, ఐ లవ్ గుడివాడ కార్యక్రమాలను నిర్వహించారు. తొలుత గుడివాడ టిడిపి కార్యాలయం ప్రజా వేదిక నుండి 35వ వార్డు రాయల అప్పారావు వీధి వరకు సామాజిక, స్వచ్ఛంద, సేవా సంస్థల సభ్యులు, విద్యార్థులతో కలిసి పరిసరాల పరిశుభ్రతపై ఎమ్మెల్యే రాము అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రజలతో 35వ వార్డులోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీలలో, రోడ్ల వెంబడి ఉన్న చెత్తను ఎమ్మెల్యే రాము మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, స్వచ్ఛంద సంస్థలు కలసి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కష్ణారావు, టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, నందివాడ అధ్యక్షులు దానేటి సన్యాసిరావు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వరద ప్రవాహం

ప్రజాశక్తి-అవనిగడ్డ : కృష్ణా నదికి గత నాలుగు రోజుల నుండి వస్తున్న వరద నిలకడగా కొనసాగుతోంది. ప్రకాశం బ్యారేజీ నుండి 2 లక్షలకు పైగా క్యూసెక్కుల నీరు దిగి వ కు విడుదల చేయడంతో పులిగడ్డ ఆక్విటేట్ వద్ద ఎనిమిది అడుగుల మేర నీటి ప్రవాహం కొనసాగుతోంది. అయితే నదీ గర్భంలోని పాత ఎడ్ల లంక గ్రామానికి సంబంధించి మాత్రం గ్రామం చుట్టూ వరద నీరు ప్రవహిస్తుండడంతో ఆ గ్రామస్తులు అవనిగడ్డకు వచ్చేందుకు పడవల ద్వారానే ప్రయాణం చేస్తున్నారు. వరద పూర్తిగా తగ్గితే తప్ప ఆ గ్రామానికి తిరిగి రావాలి సౌకర్యం ఏర్పడే అవకాశం కనిపించడం లేదు. ఇప్పటివరకు లంక గ్రామాలకు సంబంధించి వరద వల్ల ఎటువంటి నష్టం జరిగిన దాఖలాలు లేవు.

పాఠశాలకు మైక్ సిస్టం బహూకరణ

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం గోగినేనిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, పాఠశాల పూర్వ విద్యార్థి, విశాఖపట్నంలోని సాయి రిసార్ట్స్అధినేత దండమూడి రామకష్ణ ప్రసాద్ రూ.50,000 ఖరీదు చేసే డిజిటల్ సౌండ్ మైక్ సిస్టం విత్ వైర్లెస్ స్పీకర్స్ బహుకరించగా, గోగినేనిపాలెం గ్రామ నివాసి అత్తలూరి గోపాలకష్ణ చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాలరావుకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాలరావు మాట్లాడుతూ పాఠశాలకు మైక్ సిస్టంను బహుకరించిన దాత దండమూడి రామకష్ణ ప్రసాద్ కు, అందుకు సహకరించిన పెద్దలు అత్తలూరి గోపాలకష్ణకు కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్ని రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలి

జెసికి సిపిఎం కార్పొరేటర్ వినతి

ప్రజాశక్తి-విజయవాడ

పెరిగిన ధరలతో సరుకులు కొనుగోలు చేయలేక, రేషన్ డిపోల్లో సరుకులు ఇవ్వక పేద ప్రజల కుటుంబాలు గడవక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా రేషన్ డిపోల్లో బియ్యంతో పాటు కందిపప్పు, పంచదార, పామాయిల్, చింత పడు, ఇతర నిత్యావసర సరుకులు మొత్తం పంపిణీ చేసి, పేద ప్రజలను ఆదుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిధిమీనాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం వచ్చి రెండు మాసాలు గడిచినా కానీ రేషన్ డిపోల్లో సరుకులు లేవన్నారు. తీసుకుంటే బియ్యం....లేకపోతే ఏమి లేవు అనే పద్ధతిలో సివిల్‌సప్లై శాఖ పని చేస్తుందన్నారు. ప్రస్తుతం నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతూ... కార్మికులకు, పేద ప్రజలకు వచ్చే రాబడి తగ్గిపోతున్న తరుణంలో రేషన్ డిపోలో కందిపప్పు, పంచదార, పామాయిల్, చింతపండు ఇతర అన్ని రకాల నిత్యావసర సరుకులను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల జాతీయ వేదిక నగర్ కన్వీనర్ సిహెచ్ దుర్గారావు, నాయకులు బి నారాయణ, వి చిట్టిబాబు, కె ప్రభుదాస్, కే అప్పలనాయుడు, పి పద్మ, వి కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

దుర్గగుడి హుండీ ఆదాయం రూ.2.97 కోట్లు

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గగుడి హుండీల లెక్కింపు కార్యక్రమం సోమవారం మహామండపం ఆరో అంతస్తులో జరిగింది. 18 రోజులకు సంబంధించిన హుండీలను లెక్కించగా నగదు రూ. 2,97,47,668, బంగారం 410 గ్రాములు, వెండి 5.280 కిలోలు వచ్చాయి. యుఎస్ 681 డాలర్లు, ఆస్ట్రేలియా 875 డాలర్లు, ఇంగ్లాండ్ 20 పౌండ్లు, ఓమన్ 3.5 రియాల్స్, 9 బైంసా, కెనడా 35 డాలర్లు, యుఏఇ 765 దిర్హమ్స్, యూరప్ 30 యూరోలు, మలేషియా 62 రింగ్గిట్స్, సౌదీ 107 రియాల్స్, సౌత్ ఆఫ్రికా 50 రాండ్స్, థాయిలాండ్ 280 భట్స్, కతార్ 17 రియాల్స్ కానుకలు సమర్పించారు. ఆన్‌లైన్ ఈ - హుండీ ద్వారా రూ.56,320 వచ్చినట్లు ఆలయ ఈవో కె.ఎస్.రామారావు తెలిపారు.

ఆలయ అభివృద్ధి పనుల పరిశీలన

దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ ఎస్ సత్యనారాయణ. దుర్గగుడి కార్యనిర్వాహనాధికారి కె.ఎస్ రామారావు ఆలయ అభివద్ధి పనులను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అన్నదానం, ప్రసాదం పోటు, తదితర పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి కొన్ని సూచనలు దేవస్థానం వారికి అందజేశారు.

దేవాన్ష్‌కు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్సులో స్థానం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: అద్భుతమైన పరిజ్ఞానం, విశేష ప్రతిభతో నగరంలోని లిటిల్ బ్రెయిన్స్ స్కూల్ విద్యార్థి దేవాన్ష తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్సులో స్థానం సాధించాడని స్కూల్ డైరెక్టర్ ఫణి ప్రసాద్ ముక్తేవి తెలిపారు. సిద్ధార్థ నగర్‌లోని పాఠశాల ప్రాంగణంలో సోమవారం తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్సులో స్థానం సాధించిన దేవాన్ష్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఫణి ప్రసాద్ ముక్తేవి మాట్లాడుతూ దేవాన్ష్ ప్రస్తుతం తమ పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్నాడని, అతను చాలా ఆసక్తికల, తెలివైన విద్యార్థి అన్నారు. చదువులో, సాదారణ పరిజ్ఞానంలో మంచివాడని ఇటీవల అతను డైనోసార్, హిందూ పురాణ దేవతలపై ఆసక్తిని కనపరచాడన్నారు. పుస్తకాలు చదవరడంతో పాటు ప్రతి అంశాన్ని గుర్తుంచుకునేవాడని అన్నారు. డైనోసార్ యొక్క ఎన్‌సైక్లోపీడియా పుస్తకం మొత్తం చదివాడన్నారను. అతను 30 కంటే ఎక్కువ డైనోసార్ జాతులను గుర్తించగలిగాడన్నారు. వాటియొక్క నిర్ధిష్ట లక్షణాలు, గురించి చెప్పలగడన్నారు. అలాగే శిలాజీకరణ ప్రక్రియ, వాహనాలు, ఆయుధాలు, జాతీయ చిహ్నాలు, ఆకారాలు, పక్షులు, పండ్లు, కూరగాయలు, రవాణా పద్ధతులు, ఆకారాలు,నెలలు, వారంలోని రోజులు, శరీర భాగాలు వాటన్నిటినీ పఠించాడని ఎపుడు అనిగా చెప్పగలడన్నారు. పౌరాణిక దేవుళ్ళ, రాక్షసుల గురించి చెప్పగలడన్నారు. సుమారు 400కుపైగా ప్రదర్శనల ద్వారా తన అద్భుత జ్ఞాపకశక్తిత ద్వారా తెలియచేశాడన్నారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలి

ప్రజాశక్తి-వన్‌టౌన్: డ్రగ్స్ రహిత దేశంగా మార్చడానికి విద్యార్థులు కృషి చేయాలని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) సెక్రటరీ చిట్టి అమర్ సుధీర్ తెలిపారు. అంతర్జాతీయ యువజన దినోత్సవం కార్యక్రమం కళాశాలలో సోమవారం ఎంతో ఘనంగా నిర్వహించారు. సైన్స్ అండ్ హ్యుమానిటీస్, యాంటీ ర్యాగింగ్ సెల్ విభాగాల ఆధ్వర్యంలో నషాముక్త భారత్ అభియాన్ అంశంలో సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ట్రెజరర్ కాజా రాఘవయ్య, ప్రిన్సిపాల్ ఇన్చార్జ్ డాక్టర్ ఏ.పతంజలి శాస్త్రి ప్రసంగించారు. అనంతరం ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు వివిధ ఆటల పోటీలను నిర్వహించారు. డాక్టర్ ఏ రమాదేవి ఆధ్వర్యంలో డాక్టర్ పి నరేష్, అధ్యాపకులు, రోటరాక్ట్ క్లబ్ మెంబర్స్ సహకారంతో కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

పారా థైరాయిడ్ కేన్సర్‌కు విజయవంతంగా చికిత్స

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: గుండె వైఫల్యంతో పాటు అరుదైన పారా థైరాయిడ్ కేన్సర్‌తో బాధపడుతున్న 35 ఏళ్ల మహిళలకు నగరంలోని అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్ (ఏవోఐ)లో విజయవంతంగా చికిత్స నిర్వహించినట్లు ప్రముఖ సర్జికల్ ఆంకాలజిస్టు డాక్టర్ కళ్యాణ్ పోలవరపు, డాక్టర్ ఇషాంత్ అయినపూడి తెలిపారు. నగరంలోని అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్ నందు సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాదారణ ఎముకల నొప్పి, బలహీనతతో ఏవోఐకి రోగి వచ్చాడన్నారు. అమె ఆరు నెలలుగా ఈసమస్యతో బాధపడుతున్నారని, ఆమెకు పలు వైద్య పరీక్షలను నిర్వహించినటులఁ తెలిపారు. పరీక్షలలో రక్తంలో అధిక స్థాయిక్యాల్షియం, ఎడమ పారా థైరాయిడ్ గ్రంథి అతి చురుకుగా ఉన్నట్లు వెల్లడైందన్నారు. ఈపరిస్థితిని హైపర్ పారా థైరాయిడిజంతోకూడిన ప్రైమరీ హైపర్ కాల్సెమియాగా పిలుస్తారన్నారు. ఎడమ పారా థైరాయిడ్ గ్రంథి పెరిగినట్లుగా వైద్య పరీక్షల్లో నిర్ధారణ అయిందన్నారు. ఇది అన్నవాహికకు అతుక్కుని ఉందని, దీనికి తోడు ఆమెకు తేలికపాటి గుండె వైఫల్యంతో ఏట్రియాల్ సెప్టల్ డిఫెక్ట్ అనే గుండె సమస్య ఉందన్నారు. దీనిని సవాలుతో కూడిన కేసుగా పరిగణించి చికిత్స ప్రారంభించినట్లు తెలిపారు. తమ వద్ద ఉన్న నిపుణులైన క్యాన్సర్ వైద్యులతో చికిత్స అందించామని ప్రస్తుతం మహిళ పూర్తి స్థాయిలో ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు.

చికెన్ ఫాక్స్, షింగిల్స్‌పై అవగాహన

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ

చికెన్ షాక్స్, షింగిల్స్ (సర్ఫి) వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు గ్లాస్ కో స్మిత్‌లైన్ ఫార్మాస్యూటికల్ సంస్థ ప్రతినిధి వి.అగర్వాల్ తెలిపారు. నగరంలోని పలు ప్రాంతాలలో సోమవారం స్థానిక ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ముఖ్యంగా 50 సంవత్సరాలు పైబడిన వారికి ఎక్కువగా షింగిల్స్ సమస్య వచ్చే అవకాశం ఉందని అటువంటి వారు ఏవిధమైన జాగ్రత్తులు తీసుకోవాలని వైద్యులను ఎలా సంప్రదించాలనే దానిపై తెలియచేస్తున్నామన్నారు. అలాగేచికెన్ పాక్స్ ఉంటే వైరస్ పెరగకుండా ఏవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలో తెలిచేసినట్లు తెలిపారు. ముఖ్యంగా రోగ నిరోధక శక్తి తగ్గినపుడు చికిన్ పాక్స్ వైరస్ పెరుగుతుందని ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ప్రజాశక్తి-భవానీపురం

భవానీపురం పరిధిలోని 11 కెవి ఫీడర్ లైన్ల మరమ్మతులో భాగంగా ఈ నెల 13వ తేదీ మంగళవారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు యం.ఐ.జి– 1 బ్లాకులు, స్వాతి థియేటర్ రోడ్, మానవమందిర్ రోడ్, అమత అపార్ట్‌మెంట్ రోడ్, పోపూరివారి వీధి, హనుమాయ వీధి, గుడివాడ రామారావు వీది, ప్రసాద్ హోటల్ రోడ్, లత హాస్పిటల్ రోడ్, ఎం.పీ.దాస్ వీధి, ఆకుల రాజేశ్వరరావు మిల్ రోడ్ మరియు చెట్ల బజార్ వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.వి.సుధాకర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖ వారికి సహకరించాలని కోరారు.

నైపుణ్యాలకు పదును పెడితే మంచి ఉపాధి

ప్రజాశక్తి-వన్‌టౌన్: విద్యార్థులు తమలోని నైపుణ్యాలకు పదును పెడితే మంచి ఉపాధి అవకాశాలను పొందుతారని హిందూజ గ్లోబల్ సొల్యూషన్స్ ఆపరేషన్స్ ఇండియా జనరల్ మేనేజర్ గీతా రాజపుత్ అన్నారు. కేబీఎన్ కళాశాల కంప్యూటర్స్ విభాగం, ప్లేస్‌మెంట్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ నాస్కామ్ సౌజన్యంతో కెరీర్ గైడెన్స్‌పై సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గీతారాజపుత్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాపితంగా విస్తత ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ప్రధానంగా కంప్యూటర్స్, డేటా అనలిటిక్స్, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ వంటి రంగాల్లో మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. అయితే వాటికి సంబంధించి నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాస్కామ్ ఏపీ, టీఎస్ రాష్ట్రాల రీజనల్ లీడ్ (అకాడమిక్) బి.ప్రవీణ్‌కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వీ నారాయణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జీ కృష్ణవేణి, విభాగాధిపతి పీ రవీంద్ర, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'జయహో భారత్' ఆర్ట్ కాంటెస్ట్ బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ : 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని చిన్నారుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న సృజనాత్మకశక్తిని వెలికితీసి వారికి దేశ సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేయాలనే ముఖ్య ఉద్దేశంతో ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్, మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో రీ క్రియేట్ త్రీడీ లైఫ్ కాస్టింగ్ వారి సమర్పణలో చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఎంబి భవన్‌లో బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ వర్కింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ రోడ్డులోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 15వ తేదీ మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు ఒకటో తరగతి నుంచి పీజీ చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి ప్రవేశ రుసుము లేకుండా 'జయహో భారత్... ఆర్ట్ కాంటెస్ట్' ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొత్తం నాలుగు విభాగాల్లో జరిగే ఈ పోటీల్లో సబ్ జూనియర్స్ (1,2,3 తరగతులు) నాకు నచ్చిన ప్రదేశమే భారత్ అంశంపై, జూనియర్స్ (4,5,6 తరగతులు) నేను మెచ్చిన మన సంస్కృతి అంశంపై, సీనియర్స్ (7, 8, 9, 10 తరగతులు) భారత దేశం నా స్వర్గసీమ అంశంపై, సూపర్ సీనియర్స్ (ఇంటర్, డిగ్రీ, పీజీ) పురోగమన వైతాళికుల పొట్రేట్ చిత్రాలపై చిత్రాలు గీయాల్సి ఉంటుందని చెప్పారు. సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆ తర్వాత బహుమతి ప్రదానోత్సవం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖాధికారి యు.వి.సుబ్బారావు, మోడ్రన్ అకాడమీ డైరెక్టర్ సుంకర పాపారావు తదితరులు పాల్గొంటారని చెప్పారు. ఆసక్తి గల విద్యార్థులు తమ పేర్లను వాట్సాప్ నెంబరు 9347950085, ఈమెయిల్ forumforartistsvja@gmail.com ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జాషువా సాంస్కృతిక వేదిక కార్యదర్శి గుండు నారాయణరావు, ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ అధ్యక్షుడు సునీల్‌కుమార్ అనుమకొండ, ఉపాధ్యక్షుడు గిరిధర్ అరసవల్లి, ప్రధాన కార్యదర్శి స్ఫూర్తి శ్రీనివాస్, ఉమెన్ వింగ్ ఇన్చార్జి సంధ్యారాణి, వర్కింగ్ కమిటీ సభ్యులు లలితా సౌజన్య, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రద్దైన పెన్షన్లను పునరుద్ధరించాలి : సత్యబాబు

ప్రజాశక్తి-వన్‌టౌన్

రద్దు చేసిన పెన్షన్లు పునరుద్ధరించాలని, అలాగే కొత్త పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని సిపిఎం ఫ్లోర్‌లీడర్, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. కొత్తపేటలోని మోటరు హనుమంతరావు శ్రామిక భవన్‌లో ఆదివారం రాత్రి పెన్షనర్ల సమావేశం నిర్వహించారు. సత్యబాబు మాట్లాడుతూ అధికారం చేపట్టిన నూతన కూటమి ప్రభుత్వం రద్దు చేసిన పెన్షన్లను పునరుద్ధరించాలని కోరారు. అలాగే కొత్త పెన్షన్లు దాఖలు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఒంటరి మహిళ వయోపరిమితి గతంలో ఉన్న 35 సంవత్సరాలకు మార్పు చేయాలని, సదరం సర్టిఫికెట్ల ప్రక్రియ ప్రతినెలా చేపట్టాలని కోరారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.